

చివరి వారంలో గోవాడ షుగర్స్ క్రషింగ్

» ఎండీ సన్యాసినాయుడు

చోడవరం, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): ఈ నెల చివరి వారంలో గోవాడ షుగర్స్ క్రషింగ్ ప్రారంభంకానున్నదని ఫ్యాక్టరీ ఎండీ వి.సన్యాసినాయుడు తెలిపారు. శనివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ప్రస్తుతం ఓవర్‌హాలింగ్ పనులు జరుగుతున్నాయని, ఇవి త్వరలోనే పూర్తి చేసి రెండవ వారంలో బాయిలర్‌ను వెలిగించి క్రషింగ్‌కు సన్నద్ధం చేస్తామన్నారు. ప్రస్తుతం రైతులు కోతల పనుల్లో నిమగ్నమై ఉన్నారన్నారు. ఈ నెలాఖరుకు కానీ చెరకు కటింగ్ చేసే పరిస్థితి లేనందున నెలాఖరును క్రషింగ్ ప్రారంభించనున్నామని తెలిపారు.

ఉత్సాహంగా పీటీఎంలు

సమావేశాలకు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు హాజరు

» పండుగ వాతావరణంలో నిర్వహణ

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి/న్యూస్ నెట్‌వర్క్)

జిల్లా వ్యాప్తంగా శనివారం మెగా పేరెంట్, టీచర్ మీట్(పీటీఎం) పండుగ వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



మాకవరపాలెం హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

జిల్లాలో 1,447 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై పాఠశాలల అభివృద్ధికి దిశానిర్దేశం చేశారు. పలు పాఠశాలల్లో బాలబాలికలు ఫ్యాన్సీ వస్త్రాలను ధరించి ఆట పాటలతో సందడి చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మాకవరపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో, నాతవరం మండలం ఎర్రవరం పాఠశాలల్లో జరిగిన కార్యక్రమానికి స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఎస్.రాయవరం మండలం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హోం మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. కశింకోట బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ హాజరయ్యారు. రోలుగుంట, రావికమతం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పాల్గొన్నారు. మాడుగుల జడ్పీ ఉన్నత పాఠశాలలో సమావేశానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. పరవాడ మండలం తానాం బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, కలెక్టర్ విజయకృష్ణన్ హాజరయ్యారు. ఎలమంచిలి జడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు పేరెంట్, టీచర్ మీట్‌కు హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా బోధన ఎలా ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, హెల్త్ కార్డులు అందజేశారు.



ఎస్ రాయవరంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న హోం మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్



ఎల్ అండ్ టీ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి నారా లోకేశ్, జీఎంఆర్ అధినేత గ్రంథి మల్లికార్జునరావు

టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

నైపుణ్యం గల యువతకు అపార అవకాశాలు

» హ్యూమన్ బ్రెయిన్ డెవలప్ చేస్తున్న ఎలాన్ మస్క్
» అటువంటి ఆవిష్కరణలతో భవిష్యత్తులో ఊహించని మార్పులు
» ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎల్ అండ్ టీ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్
» అంతర్జాతీయ ఎకానమీలో కీలకంగా మారిన భారత్
» పూర్వ విద్యార్థుల సంఘు వ్యవస్థాపక ఛైర్మన్ గ్రంథి మల్లికార్జునరావు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆధునిక టెక్నాలజీతో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఆ మార్పుల కారణంగా వస్తున్న అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని ఎల్ అండ్ టీ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ పిలుపునిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో ... మిగతా 8వ పేజీలో

ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పాఠ్యాంశాల రూపకల్పన

» పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తాం
» విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నాం
» రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ ... వివరాలు మెయిన్‌లో

జోరందుకున్న వరి కోతలు

పాడి వాతావరణంతో రైతుల్లో ఆనందం

» జిల్లాలో 30 వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తి

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

తుఫాన్ ప్రభావంతో గత కొద్ది రోజులుగా నెలకొన్న ప్రతికూల వాతావరణంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చేతికందాల్సిన పంట నష్టపోవాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన రెండు, మూడు రోజులుగా పొడి వాతావరణం నెలకొనడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి.



కె.కోటపాడులో వరి కోత పనుల్లో రైతులు

తుఫాన్ ప్రభావంతో వ్యవసాయాధికారుల సూచనల మేరకు కోత పనులు వాయిదా వేసుకున్న వరి రైతులు ప్రస్తుతం వాతావరణం సహకరించడంతో జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో వరి కోతల పనుల్లో నిమగ్నమయ్యారు. మరి కొందరు ఇప్పటికే కోత కోసిన వరి కంకులను కుప్పలు వేసుకొని, నూర్పిడి పనులకు సన్నద్ధమవుతున్నారు. కొన్ని మండలాల్లో వరి కోతలు ఊపందుకున్నాయి. జిల్లా వ్యవసాయాధికారుల గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 1.40 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆలస్యంగా నారుమడులు తయారు చేసుకున్న రైతులు ఊడ్పుల పనులు కాస్త ఆలస్యంగానే పూర్తి చేశారు. దీంతో ఇప్పుడిప్పుడే జిల్లా వ్యాప్తంగా వరి కోత దశకు వచ్చింది. ఇటీవల తుఫాన్ ప్రభావంతో పంట చేతికందాల్సిన వరి పంట చేజారిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేసినా వాతావరణం సహకరించడంతో జిల్లాలో ముమ్మరంగా వరి కోతలు జరుగుతున్నాయి. జిల్లాలో 24 మండలాలు ఉండగా 30 వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయని, 20 వేల ఎకరాల్లో వరి కుప్పలు వేశారని, మరో 10 వేల ఎకరాలు వరి కోతలకు సిద్ధంగా ఉన్నట్టు వ్యవసాయ శాఖ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల వ్యవసాయ డివిజన్‌లలో వరి కోతలు కాస్త వేగం పుంజుకున్నా ఎలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో కాస్త నెమ్మదిగా వరి కోతలు జరుగుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లో ఆయా మండలాల్లోనూ వరి కోతలు వేగం పుంజుకుంటాయని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు తెలిపారు.



30 దాటాకే.. మూడు ముళ్లు

ఆర్థికంగా స్థిరపడకుండా పెళ్లి చేసుకోబోమంటున్న నేటి తరం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలి'... ఇదీ పెళ్లీడు వచ్చిన పిల్లలు గల ఇంట్లో పెద్దలు చెప్పేమాట. గతంలో అమ్మాయికి 20, అబ్బాయికి 25 ఏళ్లు రాగానే పెళ్లి ప్రయత్నాలు మొదలుపెట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పెళ్లి చేసుకోవాలంటే కనీసం 30 ఏళ్లు దాటాలన్న మాట వినిపిస్తోంది. ఎంత ఒత్తిడి చేసినా ఇప్పట్లో పెళ్లి గురించి మాట్లాడొద్దంటూ పిల్లలు కుండబద్దలు కొట్టినట్టు చెప్పేస్తుండడంతో తల్లిదండ్రులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. దేశవ్యాప్తంగా...ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొనడం గమనార్హం. మన దేశంలో ప్రతి వంద మంది యువతలో 26 మంది ప్రస్తుతం 30 ఏళ్లు దాటిన తరువాత పెళ్లి చేసుకుంటున్నట్టు కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే ఉందని పేర్కొంది.

» ఉద్యోగంలో కుదురుకున్నాకే వివాహం
» అబ్బాయిలతో పాటు అమ్మాయిలదీ అదే దారి
» గ్రామీణ ప్రాంతాల్లో మరో రకమైన సమస్య
» యువకులకు ఆస్తిపాస్తులున్నా ఉద్యోగం లేనిదే సంబంధాలు రాని పరిస్థితి
» ప్రతి వంద మందిలో 26 మంది 30 ఏళ్లు తరువాత వివాహం చేసుకుంటున్నట్టు కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ

స్థిరపడాలన్న ఆకాంక్షతోనే...

ప్రస్తుతం ఆర్థికంగా స్థిరత్వాన్ని సాధించిన వారికే సమాజంలో గౌరవం లభిస్తుంది. కనీసం రూ.40 వేలు జీతం ఉంటేనే గానీ బతకలేమన్న భావనను యువతీ యువకులు వ్యక్తం చేస్తున్నారు. స్నేహితుల ద్వారా పెళ్లి తరువాత పెరిగే ఖర్చులు గురించి తెలుసుకుంటున్న పలువురు...సరైన సంపాదన రాకుండా పెళ్లి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని భయపడుతున్నారు. అందుకే కెరియర్‌లో స్థిరపడి ఆర్థికంగా నిలదొక్కుకున్న తరువాతనే పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. ఇందుకు వయసు 30 దాటినా ఇబ్బంది లేదన్న భావనలో ఉంటున్నారు.

కుటుంబానికి భారం కాకూడదని..

ఇంట్లో ఖాళీగా కూర్చునో, చిన్నపాటి ఉద్యోగంతోనో పెళ్లి చేసుకుంటే మరిన్ని ఇబ్బందులు కొన్ని తెచ్చుకున్నట్టేనని యువకులు భావిస్తున్నారు. ఏదో చిన్నపాటి ఉద్యోగం చేస్తూ పెళ్లి చేసుకోవడం వల్ల కుటుంబానికి అదనపు భారం అవుతామే తప్ప ప్రయోజనం ఉండదనే ఉద్దేశంతో ... మిగతా 8వ పేజీలో

బరువు, బాధ్యతలను మోయలేమన్న భావన

పెళ్లి పట్ల యువత ఆలోచన భిన్నంగా ఉంటోంది. పెళ్లి చేసుకుంటే చక్రబంధంలో చిక్కుకుపోతామన్న భావన ఎక్కువ మందిలో కనిపిస్తోంది. ముఖ్యంగా పెళ్లి తరువాత బరువుబాధ్యతలు పెరుగుతాయన్న ఆలోచిస్తున్నారు. ఇటువంటి ఇబ్బందులను డబ్బులతో పరిష్కరించుకోవచ్చని యోచిస్తున్నారు. అందుకే జీవితంలో స్థిరపడిన తరువాత పెళ్లి ఆలోచన చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో అటువంటి ఆలోచనతో వస్తున్న వారిని చూశాను. పెళ్లి తరువాత ఫ్యామిలీలో గొడవలు వస్తాయని, ఇతర ఇబ్బందులు ఉంటాయన్న భయాలు కూడా చాలామందిని పెళ్లి విషయంలో ఆలోచనలో పడేస్తున్నాయి. కుటుంబ సభ్యులు ఒత్తిడితోనే 30 తరువాత కూడా పెళ్లి చేసుకుంటున్న వారి సంఖ్య ఎక్కువ. ఇటువంటి వారి వైవాహిక జీవితంలో కొన్నాళ్లకే ఇబ్బందులు కూడా వస్తున్నాయి. పెళ్లి తరువాత చూస్తున్న గొడవలు, ఇతర ఇబ్బందులు, ఈ మధ్య కాలంలో పెరుగుతున్న విడాకులు వంటివి కూడా చాలామంది పెళ్లి అనే ఆలోచనకు దూరంగా జరిగేలా చేస్తున్నాయి.

- డాక్టర్ జోస్యుల పూజిత, మానసిక నిపుణులు

కాలుష్యంతో సతమతం

ఎస్ఈజడ్‌లోని పరిశ్రమల సమీప గ్రామాలు ఉక్కిరిబిక్కిరి

» యథేచ్ఛగా కాలుష్యం, వ్యర్థ జలాలను విడిచిపెడుతుండడంతో ఇబ్బందులు



ఎస్ఈజడ్‌లోని పరిశ్రమలు

రాంబిల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): **మండలంలోని ఎస్ఈజడ్‌లో గల పలు పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల సమీపంలోని పలు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు పరిశ్రమల యాజమాన్యాలు వ్యర్థ జలాలను కాలువల్లో విడిచిపెడుతుండడంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని సమీప గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.**

మండలంలో సెజ్ (ఎస్ఈజడ్), నాన్ సెజ్‌లో 200కి పైగా పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో అధికంగా ఫార్మా కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీలు సుమారు 30 గ్రామాలకు అతి సమీపంలో ఉన్నాయి. ఈ కంపెనీల ద్వారా వెలువడే కాలుష్యం గ్రామాల్లోకి అధికంగా వస్తుంది. కంపెనీల యాజమాన్యాలు రాత్రి వేళల్లో కాలుష్యాన్ని విడిచిపెడుతున్నాయని, దీని వల్ల భరించలేని దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని చెబుతున్నారు. ఇప్పటికే లాలంకోడూరు, లోవపాలెం, వెంకయ్యపాలెం, గజిరెడ్డిపాలెం, కొండవారపాలెం, కృష్ణంపాలెం, గొరపూడి, అప్పన్నపాలెం, ఎస్ఈజడ్ పునరావాసకాలనీ, తదితర గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయి. సెజ్‌లోని పలు పరిశ్రమల నుంచి రసాయనాలతో ... మిగతా 8వ పేజీలో



పరిశ్రమలు విడిచిపెట్టిన వ్యర్థ జలాలతో రంగు మారిన లాలంకోడూరు వద్ద గల కాలువలోని నీరు

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి



అనకాపల్లిలోని నాగేంద్రుని ఆలయంలో విశేష అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

జిల్లాలో సుబ్రహ్మణ షష్టి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలు ఆలయాల్లో సుబ్రహ్మణేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

- అనకాపల్లి టౌన్/ఆంధ్రజ్యోతి

కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ ప్రక్షాళన

» తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత.. » ఉత్సాహంగా.. ఉల్లాసంగా పాఠశాలల్లో పండుగ


ఎస్.రాయవరం జడ్పీ హైస్కూల్‌లో హోం మంత్రి వంగలపూడి అనితను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


రాంబిల్లి: దిమిలి హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు



ఎలమంచిలి: కొత్తపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు


అచ్యుతాపురంలో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా ప్రమాణం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎస్.రాయవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యాశాఖలో కూటమి ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొచ్చిందని, విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రణాళికతో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి హోంమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుండడంతోపాటు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి కూడా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. స్కూలు నుంచి వచ్చిన తరువాత తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హోం మంత్రి అనితను హెచ్‌ఎం, ఉపాధ్యాయుల బృందం, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అప్పారావు, తహసీల్దార్ రమేష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ, మాజీ ఎంపీపీ యేజెర్ల వినోద్‌రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, టీడీపీ నాయకులు వెంకటరాజు, తుంపాల నాగేశ్వరరావు, అల్లు నరసింహమూర్తి, జనసేన నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలను సందడిగా నిర్వహించారు.

పాయకరావుపేటలో..

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభ, విద్యాభివృద్ధి, మిడ్డే మీల్స్ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులు, నాయకులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు, నాయకులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేశారు. స్థానిక మంగవరం రోడ్డులోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిరుకూరి కుమారి అధ్యతన జరిగిన పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఎంపీడీఓ ఎ.జయప్రకాశరావు, ఎంఈఓ కేఎస్.గాంధీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, హెచ్‌ఎం భవానీ, టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు మలిపెద్ది మల్లీశ్వరి పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

మండలంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు శనివారం పండగ వాతావరణంలో జరిగాయి. ప్రతీ పాఠశాలలో సంక్రాంతికి వేసినట్టు ముగ్గులు వేశారు. అచ్యుతాపురం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో డీపీఓ శిరీషారాణి, ఎంఈఓ దేవరాయడు, ఏపీఐఐసీ జెడ్ఎం హరిప్రసాద్, సీఐ నమ్మి గణేష్, పుప్పే శ్రీనివాస యాదవ్, పంచదార్ల పైడిరాజు, లాలం శ్రీను, రెడ్డి నగేష్, గొంప నరసింహనాయుడు, డ్రీమ్స్ నాయుడు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో..

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయని ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. శనివారం మునిసిపాలిటీ, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పండుగ వాతావరణంలో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. కొత్తపేట జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రగడ మాట్లాడుతూ ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎంపవర్ అనే విద్యా లక్ష్యాలతో దేశంలోనే తొలిసారిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీఐ ధనుంజయరావు, హెచ్‌ఎం టీవీఎస్. సాయిబాబా పాల్గొన్నారు. అలాగే పురుషోత్తపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నేత కొలుకులూరి విజయ్‌బాబు, ఐటీడీపీ ఇన్‌చార్జి రాజాన వెంకునాయుడు పాల్గొన్నారు. జంపపాలెం, తులసీనగర్ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు శాస్త్రి, హిమబిందు, బొడ్డేడ సత్యనారాయణ పాల్గొన్నారు. కొక్కిరాపల్లి అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎంపీపీ బోదెపు గోవింద్, మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అధికారులు, కూటమి నేతలు గొర్లె నానాజీ, బొద్దపు శ్రీను, కొఠారు సాంబ, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, కర్రి రూన్సీకరణం రవి పాల్గొన్నారు.

కోటవురట్లలో..

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల ప్రత్యేకాధికారిణి ఉదయశ్రీ అన్నారు. మండలంలోని పాములవాక, జల్లూరు, కోటవురట్ల హైస్కూల్, కస్తూర్బా విద్యాలయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలలో ముగ్గుల పోటీల విజేతలకు ప్రిన్సిపాల్ సరితాదేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కాశీవిశ్వనాథం, సిద్దాబత్తుల సత్యనారాయణ, సర్పంచ్ లాలం పద్మావతి, హెచ్‌ఎంలు శ్రీనివాస్‌మూర్తి, శ్రీలక్ష్మి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం పేరెంట్స్, టీచర్ల సమావేశాలు పండుగలా సాగాయి. పిల్లలు, ఉపాధ్యాయులంతా పాఠశాలలను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. చినదొడ్డిగల్లులో నిర్వహించిన సమావేశంలో ఎస్‌ఐ సన్నిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంఈవోలు కె.నరేశ్, వేమగిరి నూకరాజు దేవవరం, నక్కపల్లిలో నిర్వహించిన సమావేశాలకు హాజరయ్యారు. వేంపాడు, డీఎల్ పురం, జానకయ్యపేట, ఉద్దండపురం, దేవవరం, పెదబోదిగల్లం, రాజయ్యపేట హైస్కూళ్లు, ప్రాథమిక పాఠశాలలు, కేజీబీవీ, గురుకులాల్లో పేరెంట్స్ సమావేశాలను ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్‌లో..

మండలంలోని పాఠశాలల్లో శనివారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెంటకోట, పెదరాంభద్రపురం, శ్రీరాంపురం, వెంకటనగరం, సత్యవరం, గోపాలపట్నం, మంగవరం, మాసాహెబ్‌పేట, తదితర గ్రామాలలో నిర్వహించిన సమావేశాల్లో పాఠశాలల చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కేఎస్. గాంధీ, ఎంఈఓ-2 రమేశ్, పాఠశాలల చైర్మన్లు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మునగపాకలో..

తల్లిద్రండులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం బృహత్తరమని మండల ప్రత్యేకాధికారి జి.ప్రభాకర్‌రావు అన్నారు. మండలంలోని 49 ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం పీటీఎం సమావేశాలు పెద్ద పండుగలా జరిగాయి. మునగపాక జడ్పీ హైస్కూల్‌లో జరిగిన వేడుకలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఏకాభిప్రాయం ద్వారా విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి దోహదం అవుతుందన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఉషారాణి, ఎంఈవో వేణుగోపాలరావు, పీహెచ్‌సీ వైద్యాధికారిణి విమలగిరి, పాఠశాల చైర్మన్ ఆడారి సూర్యచంద్రరామారావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అలాగే తిమ్మరాజుపేట జడ్పీ హైస్కూల్‌లో గణిత ఉత్తమ ఉపాధ్యాయుడు తూటిపాటి లక్ష్మునాయుడును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, తహసీల్దార్ ఆదిఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో..

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో శనివారం పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు సందడిగా జరిగాయి. ఆయా పాఠశాలల హెచ్‌ఎంల అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. దిమిలి హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ సర్పంచ్ వడ్డీకాసులు, పంచదార్ల, గోవిందపాలెం, రాంబిల్లి, కేజీబీవీ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల మండల శాఖ అధ్యక్షులు వి.దిన్‌బాబు, పప్పల నూకన్నదొర, వెంకటాపురం, వెంకటాపురం, రాంబిల్లి పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రంగనాయకులు, ఎంఈవో ఎం.సూర్యారావు పాల్గొన్నారు. లోవపాలెం పాఠశాల విద్యార్థులకు తెలుగుయువత మండల అధ్యక్షుడు ఎరిపల్లి అజయ్, టీడీపీ నేతలు చెలూరి ఆనంద్, జి.బంగారాజు ఆర్థిక సాయంతో టీషర్టులు, డైరీలను అందజేశారు.


పాయకరావుపేట: టీచర్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశానికి హాజరైన తోట నగేశ్, పెదిరెడ్డి చిట్టిబాబు తదితరులు



నక్కపల్లి: చినదొడ్డిగల్లులో పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సన్నిబాబు


మునగపాక హైస్కూల్‌లో రాష్ట్రస్థాయి చెస్ పోటీలో విజయం సాధించిన విద్యార్థినిని సత్కరిస్తున్న దృశ్యం

ఘనంగా గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు


కొత్తపాలెంలో సారె ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ఎలమంచిలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొత్తపాలెంలో శనివారం మహిళలు గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటి నుంచి పిండి వంటలు తయారు చేసి, ఊరేగింపు అనంతరం అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆడారి భాస్కరరావు, గ్రామ పెద్దలు ఏపీ రెడ్డినాయుడు, ఆడారి అప్పారావు, దాడి మణికంఠ, రాపేటి వెంకట్, చంద్రశేఖర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హరిపాలెం వద్ద లారీ డ్రైవర్ల వాగ్వాదం

» అరగంట సేపు ట్రాఫిక్‌కు అంతరాయం

అచ్యుతాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం-అనకాపల్లి రహదారిలో హరిపాలెం వంతెన వద్ద శనివారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో ఇద్దరు లారీ డ్రైవర్లు తగాదా పడడంతో అరగంట సేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. రెండు భారీ వాహనాలు వంతెనపైకి వచ్చి ఉండిపోవడంతో కనీసం నడవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. అదే సమయానికి సెజ్ కర్మాగారాల్లో కార్మికులు, ఉద్యోగులను తీసుకువెళ్లే బస్సులు, ఇతర వాహనాలు రావడంతో భారీ స్థాయిలో నిలిచిపోయాయి. అయినా ఇద్దరు డ్రైవర్లు వాదులాడుకోవడం ప్రారంభించారు. దీనిని గమనించిన హరిపాలెం వాసులు లారీ వద్దకు వచ్చి ఇద్దరు డ్రైవర్లకు తీవ్రంగా మందలించడంతో వివాదం సర్దుమణిగింది. అనంతరం ట్రాఫిక్ క్లియర్ అయింది.

శ్రీరాంపురంలో పారిశుధ్య పనులు

పాయకరావుపేట రూరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరాంపురంలో శనివారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు ఈవోపీఆర్‌డీ సీహెచ్. చంద్రశేఖర్ తెలిపారు. రోడ్లపై చెత్తా, చెదారాలను తొలగించి రోడ్లను శుభ్రం చేశారు. డ్రైనేజీలలో పూడికను తీయించి, బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైవీ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న ప్రగడ


చూచుకొండలో గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న ప్రగడ

మునగపాక, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో చూచుకొండలో గౌరీపరమేశ్వరులను ఏపీ రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ప్రగడకు సాదర స్వాగతం పలికారు. ఆలయంలో ఆయన పేరిట పూజలు నిర్వహించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల నాయుడు, శంకర్, ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవతో పరిసరాల పరిశుభ్రత

» మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు


స్వచ్ఛత హీ సేవలో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్, అధికారులు

ఎలమంచిలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మునిసిపాలిటీలో పలు ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి అందరూ ముందుకు రావడం అభినందనీయమని మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు అన్నారు. శనివారం పట్టణంలోని కొమ్మాయిగుండం ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొని తుప్పలను తొలగించి ఆ ప్రాంతాన్ని అందంగా తయారు చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

'సోలార్ రూఫ్ టాప్‌తో డబ్బు ఆదా'


మాట్లాడుతున్న ఏపీఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్

పాయకరావుపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుని సొమ్ము ఆదా చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ కె.రాజశేఖర్ అన్నారు. శనివారం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడంతోపాటు అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్ ప్రభుత్వానికి ఇచ్చి తిరిగి ఆదాయం పొందవచ్చన్నారు. ఏడీఈ వైవీ.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుచేసుకునేవారికి ప్రభుత్వం రాయితీ ఇవ్వడంతోపాటు పలు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఏఈ మహంకాళేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, రూరల్ ఏఈ ఎం.పరదేశి, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

'మత్స్యకారులకు వేట నిషేధ భృతి చెల్లించాలి'

ఎస్.రాయవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేలు భృతి ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ఎం. సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం రేవుపోలవరంలో వేట నిషేధ భృతి చెల్లించాలంటూ స్థానిక మత్స్యకారులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జూలై నెలలో ఇవ్వాల్సిన వేట నిషేధ భృతి నేటికి కూడా అందకపోవడంతో మత్స్యకారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి మత్స్యకారులకు వేట నిషేధ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వాసపల్లి అప్పన్న, చేపల పోలీస్, మత్స్యకారులు మునిలి, మాధవ పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం


టీడీపీ మండల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అనిత

ఎస్.రాయవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో టీడీపీ నూతన కార్యాలయాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం ప్రారంభించారు. అంతకముందు ఆమె గ్రామంలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త బొలిశెట్టి గోవిందరావు, అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనిత స్వామివారికి పూజలు చేసిన తర్వాత పండితులు హోం మంత్రిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యోజెర్ల వినోద్‌రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు ఎన్.వెంకటరాజు, ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు, నేతలు తుంపాల నాగేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, అల్లు నరసింహమూర్తి, పల్లెల జగ్గారావు పాల్గొన్నారు.

శివాలయాన్ని దర్శించుకున్న హోం మంత్రి


శివాలయంలో పూజలు చేసిన హోం మంత్రి అనిత

నక్కపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడిచెర్ల శేషలింగేశ్వరస్వామిని శనివారం మధ్యాహ్నం హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. గ్రామస్థులు, అర్చకులు, పెద్దలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అనితకు శేషవస్త్రంతో సత్కరించారు. ఆమె వెంట కూటమి నాయకులు గెడ్డం బుజ్జి, కొప్పిశెట్టి వెంకటేష్, వైబోయిన రమణ, పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, వైబోయిన సత్య పాల్గొన్నారు.

తప్పిన పెనుప్రమాదం


అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టిన కారు

నక్కపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నక్కపల్లి వద్ద హైవేపై శనివారం పెనుప్రమాదం తప్పింది. గుంటూరు నుంచి విశాఖ వెళుతున్న కారు లారీని తప్పించబోయి హైవే డివైడర్ గ్రిల్స్‌ని ఢీకొంది. కారులో వస్తున్న ఐదుగురు స్నేహితులకు ఎటువంటి గాయాలు కాలేదు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

నేత్రపర్వంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం


అచ్యుతాపురం: నునపర్తిలో పాలాభిషేకం చేస్తున్న అర్చకులు


ఎలమంచిలిలో సుబ్రహ్మణ్యస్వామి కల్యాణంలో పాల్గొన్న చైర్‌పర్సన్ రమాకుమారి, రామకృష్ణ దంపతులు


నక్కపల్లి: ఉపమాక శివాలయంలో సుబ్రహ్మణ్యస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

అచ్యుతాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం శనివారం నునపర్తి, అచ్యుతాపురంలలో ఘనంగా నిర్వహించారు. హరిహర పంచాయతన క్షేత్రం (సిద్ధాశ్రమం)నునపర్తిలో పళని వాసుని కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. సుమారు 200 మంది భక్తులు పాలకావిడ్లతో వచ్చి పాలాభిషేకం చేశారు. ఆలయ ప్రధానార్చకులు గండికోట వెంకట బ్రహ్మ శ్రీనివాస శర్మ స్వామివారికి పాలభిషేకం, అనంతరం కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండితులు దిగుదాడి రుద్రయ్య, ఆలయ ధర్మకర్త బొజ్జ అప్పారావు, రెడ్డి నగేష్, గొంప నరసింహ నాయుడు, వెన్నెల అప్పలనాయుడు, ఆలయ కన్వీనర్ తెడ్లపు సతీష్, గెడ్డం గంగరాజు తదితరులు పాల్గొన్నారు. అచ్యుతాపురంలో గల సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మునగపాకలో..

మండలంలో తిమ్మరాజుపేట, మునగపాక గ్రామాల్లో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సుబ్రహ్మణ్యస్వామికి శనివారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అదే విధంగా శ్రీపాలేశ్వర, భీమేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు కోటేశ్వరశర్మ పర్యవేక్షణలో పూజలు జరిగాయి. తిమ్మరాజుపేటలో భారీ అన్నసమారాధన ఏర్పాటుచేశారు.

రాంబిల్లిలో..

మండలంలోని లాలంకోడూరులో వెలసిన స్వయంభూ సప్తపడగల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుక శనివారం వైభవంగా జరిగింది. వేదపండితులు స్వామి వారి కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. స్వామిని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, పలువురు నేతలు దర్శించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రగడకు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కశిరెడ్డి నర్సింగరావు, కశిరెడ్డి సత్యనారాయణ, కశిరెడ్డి రమేష్‌నాయుడు, మురళీకృష్ణ అన్ని ఏర్పాట్లు చేశారు.

నక్కపల్లిలో..

మండలంలోని ఉపమాక, గొడిచెర్ల కొత్తూరు గ్రామంలో శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉపమాక శివాలయం ఆవరణలో వున్న సుబ్రహ్మణ్యస్వామికి ఆలయ అర్చకులు మహేశ్, సంతోశ్ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. గొడిచెర్ల కొత్తూరులో వున్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేశారు.

పాయకరావుపేటలో..

సుబ్రహ్మణ్యస్వామి షష్ఠిని పట్టణ ప్రజలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగస్వామి ఆలయం, బృందావనంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం, ఎల్‌టీ.కాలనీలోని శివాలయం, దుర్గాలమ్మచెట్టు ఆలయాలకు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు పూజలు చేశారు. సాయంత్రం ఈ ఆలయల్లో సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఎలమంచిలిలో..

పట్టణంలో శనివారం సుబ్రహ్మణ్య స్వామి షష్ఠిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నాగేంద్ర కాలనీలోని నాగేంద్రుని ఆలయం, పాతవీధిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, కొత్తపేట రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారు జాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పాతవీధి ఆలయంలో వల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, రామకృష్ణ దంపతులు స్వామివారికి పూజలు చేశారు. కొత్తపేట, నాగేంద్రకాలనీ ఆలయాలు వద్ద స్వామివారి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ ప్రతినిధులు బాబులు, రమణ, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి సందర్భంగా మండలంలోని కొత్తపోలవరం, ధర్మవరం అగ్రహారం, తదితర సుబ్రమణ్యేశ్వస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పూజలు చేశారు. భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

అధికారుల నిర్లక్ష్యంతో నేలకొరిగిన మదర్ థెరిసా విగ్రహం


కూలిన మదర్ థెరిసా విగ్రహం

మునగపాక, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక మెయిన్‌రోడ్డుకు సమీపంలో ఉన్న మదర్ థెరిసా విగ్రహం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేలకొరిగింది. 2009లో ప్రజారాజ్యం నాయకుడు పెంటకోట రాము ఆధ్వర్యంలో మదర్ థెరిసా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దానిని అప్పట్లో ఆ పార్టీ వ్యవస్థాపకుడు చిరంజీవి ఆవిష్కరించారు. 15 సంవత్సరాలు కావస్తున్నా విగ్రహం సురక్షితంగానే ఉంది. విగ్రహానికి అతిసమీపంలో ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు వాటర్ పైపులైన్ భూగర్భంలో ఉంది. వారం రోజుల క్రితం మరమ్మతులు చేయడానికి ప్రాజెక్టు సిబ్బంది తవ్వకాలు జరిపారు. గొయ్యిని పూడ్చకపోవడంతో ఒడ్డున ఉన్న మదర్ థెరిసా విగ్రహం గోతిలో పడింది. ఈ సంఘటనపై నిర్వాహకులు రాము తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే విగ్రహం కూలిపోయిందని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.



మంత్రి లోకేశ్‌కు సాదర స్వాగతం

అనకాపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్‌కు జిల్లా టీడీపీ నాయకులు సాదర స్వాగతం పలికారు. శనివారం విశాఖపట్నం విమానాశ్రయంలో లోకేశ్‌ను మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగం పలికారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన

- విద్యార్థినులు అన్ని రంగాల్లోనూ రాణించాలి
- విద్యాలయాల్లో సమస్యల పరిష్కారానికి కృషి
- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

పరవాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చెప్పారు. మండలంలోని తానాం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారే ఉన్నత పదవుల్లో ఉన్నారన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలకు మంచి నడవడికను అలవర్చాలన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులే ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారికి ప్రభుత్వమే అన్ని వసతులను సమకూర్చుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన జరుగుతున్నదన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి అన్ని రంగాల్లోనూ రాణించాలని కోరారు. బాలికల గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థినులతో నిర్వహించిన యోగాసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.


తానాం బాలికల గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

విద్యార్థినులతో కలెక్టర్ సందడి

మండలంలోని తానాం ప్రభుత్వ గురుకుల పాఠశాలకు కలెక్టర్ విజయకృష్ణన్ సందర్శించి విద్యార్థినులతో సందడి చేశారు. విద్యార్థినుల కోరిక మేరకు వారితో ఫొటోలు దిగి కేరింతలు కొట్టి ఉత్సాహం నింపారు. అలాగే ఉపాధ్యాయులు, సిబ్బందితోనూ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఏపీ ఆయిల్ సీడ్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, డీఈవో అప్పారావునాయుడు, మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, సర్పంచ్ కన్నూరు దేవి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రొంగలి నాగరాజు, తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో ఎస్డీ శ్యామ్‌సుందర్, ఎంఈవోలు దివాకర్‌రావు, సాయిశైలజా, ప్రిన్సిపాల్ ఎం.సుహాసిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే పంచకర్ల

మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం..

- వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ విజయకృష్ణన్

పరవాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వినియోగానికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదకరమని తెలియజేస్తూ జిల్లా పోలీస్ శాఖ ముద్రించిన వాల్‌పోస్టర్లను శనివారం తానాం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె ఆవిష్కరించారు. మత్తు పదార్థాల జోలికి పోవద్దంటూ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, పరవాడ సీఐ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా, పోలీసులు, విద్యార్థులు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా పిలుపునిచ్చారు. మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌లో భాగంగా శనివారం జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా ప్రాణాపాయం తలెత్తే ప్రమాదం ఉందన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టిసారించాలని సూచించారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని విద్యార్థులతో పలికించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్మడం, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబరు 1972కు సమాచారం అందజేయాలని, అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ పై ఆయన యువతకు సూచనలు చేశారు. ఏ ఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరాల ఉచ్చులో పడితే 1930 నంబరుకు ఫిర్యాదు చేస్తే బాధితుల నగదు పోకుండా నివారించడానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు వాడొద్దంటూ ప్రతిజ్ఞ చేయడంతో పాటు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి, సీఐలు టీవీ విజయ్‌కుమార్, ఎంవీ నారాయణ, ఎస్ఐలు సత్యనారాయణ, ఈశ్వరరావు, హెచ్ఎం బ్రహ్మాజీ, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి


భోగలింగేశ్వరున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా... (ఇన్‌సెట్‌లో) ఉత్సవమూర్తులు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు చోట్ల సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక భోగలింగేశ్వరస్వామి ఆలయంలో వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి వార్షిక కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. బుద్ధ చిరంజీవి దంపతులు, ఓం శివ దంపతులు కల్యాణంలో కూర్చొని పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ స్వామివారికి పూజలు చేశారు. అలాగే ఆలయంలోని భోగలింగేశ్వరున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ పీలాను సత్కరించి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దిబ్బవీధి నాగేంద్రుని ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. సుబ్రహ్మణ్యస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. గవరపాలెం అయ్యప్పస్వామి ఆలయంలో కూడా మాలధారణ భక్తులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

సబ్బవరంలో...

సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి గ్రామంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శింకున్నారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధనను ఆయన ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, వెలమ సంఘం నేతలు బండారు రామకృష్ణ, బైలపూడి రమణ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం

సబ్బవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వీఆర్వోల సంఘం మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఇక్కడ జరిగిన వీఆర్వోల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా మలునాయుడుపాలెం వీఆర్వో టి.శేఖరరావు ఎన్నికయ్యారు. అలాగే మండల ఉపాధ్యక్షుడిగా బి.అప్పలరాజు (ఆరిపాక), కార్యదర్శిగా కె.అనంత్ (నారపాడు), సహాయ కార్యదర్శిగా కె.రుక్మిణి (అంతకాపల్లి), కోశాధికారిగా కె.వాత్సల్యరామ్, కార్యవర్గ సభ్యులుగా పీపీ జగన్నాథరావు, ఎస్.దేముడుబాబు, డి.ఈశ్వరరావు, ఎం.గోవిందరావును ఎన్నుకున్నారు. అనంతరం తహసీల్దార్ బి.చిన్నికృష్ణను కలిసి కార్యవర్గం ఎన్నిక పత్రాన్ని అందించారు. వారికి తహసీల్దార్ శుభాకాంక్షలు తెలిపారు. వీఆర్వోల సమస్యల పరిష్కారానికి కార్యవర్గం కృషి చేయాలని ఆయన సూచించారు.


తహసీల్దార్‌కు కార్యవర్గ ఎన్నిక పత్రాన్ని అందిస్తున్న వీఆర్వోలు

మామిడి రైతులు బీమా పథకంలో చేరాలి

సబ్బవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రబీలో మామిడి తోటలకు వాతావరణ ఆధారిత స్వచ్ఛంద బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని, రైతులు ఈ పథకంలో చేరాలని ఉద్యాన శాఖాధికారి కిరణ్మయి సూచించారు. శనివారం ఇక్కడ రైతులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఒక ఎకరం మామిడి తోటలకు రూ.44 వేలు బీమా వర్తిస్తుందన్నారు. బీమా ప్రీమియం రూ.2,200 చెల్లించాలని సూచించారు. ఈ నెల 15వ తేదీలోగా అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు ఈ మొత్తాన్ని చెల్లించాలని ఆమె తెలిపారు. మామిడి పంట రుణం పొందిన రైతులు బ్యాంకులో స్వచ్ఛంద డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. రుణం పొందని రైతులు నిర్దేశిత బ్యాంకుల ద్వారా లేదా ప్రత్యేక యాప్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. ఆధార్ కార్డు, భూమి పత్రాలు, పంట సాగు ధ్రువీకరణపత్రం, బ్యాంకు పాస్ పుస్తకం కాపీ, ఫోన్ నంబర్లతో కూడిన దరఖాస్తు సమర్పించాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కోసం ఉద్యాన, వ్యవసాయాధికారులను సంప్రదించాలని తెలిపారు.

'ట్యాబ్‌లు లాక్కోవడం దారుణం'

తుమ్మపాల, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నుంచి బలవంతంగా ట్యాబ్‌లు లాక్కోవడం దారుణమని సీపీఐ జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యా శాఖ ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు లేనప్పటికీ మామిడిపాలెం జడ్పీహెచ్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను భయపెట్టి ట్యాబ్‌లు లాక్కోన్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థులకు ట్యాబ్‌లను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు.

ఫార్మా ప్రమాదంపై విచారణ చేపట్టాలి

పరవాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీలోని విజయశ్రీ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో చోటు చేసుకున్న ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన ప్రమాదంలో గాయపడి విశాఖ ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హెల్పర్, ఆపరేటర్‌ను శనివారం సీఐటీయూ నాయకులతో కలిసి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. వారు కోలుకునే వరకు యాజమాన్యం పూర్తి స్థాయి వేతనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీవీ శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పైడివాడలో వెలగని వీధి లైట్లు

సబ్బవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పైడివాడ గ్రామంలో వీధి లైట్ల పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా వీధి లైట్లు వెలగడం లేదని, చీకట్లో నానా అవస్థలు పడుతున్నామని వారు వాపోయారు. ఈ సమస్యపై పంచాయితీ కార్యదర్శికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో వీధి లైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

కొత్తూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు వాడితే జీవితాలు నాశనమవుతాయని అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవికుమార్ హెచ్చరించారు. కూండ్రం జడ్పీహెచ్ పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి వల్ల కలిగే నష్టాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్, వైట్నర్, దగ్గు మందు వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఆటపాటల కంటే ఆనందం ఇచ్చే మత్తు పదార్థమేదీ లేదన్నారు. బడిబయట ఎవరైనా సరదాగా తిరుగుదామని పిలిస్తే వెళ్లవద్దని, ఎవరైనా బలవంతం చేస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. అలాగే మత్తు పదార్థాలు సమాచారం తెలిస్తే 1972 నంబరుకు ఫోను చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.లక్ష్మి, టీడీపీ నేతలు ఎస్.సూరిబాబు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.




అనకాపల్లి పట్టణంలోని ఓ సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బలక్ష్మి


సమావేశంలో ప్రసంగిస్తున్న సబ్బవరం ఎంపీపీ సూర్యకుమారి

ఉత్సాహంగా పేరెంట్-టీచర్ సమావేశాలు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గాల పరిధిలోని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం ఉత్సాహంగా జరిగింది. జీవీఎంసీ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, గాంధీనగరం హైస్కూల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ హైస్కూల్, గవరపాలెం ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. విద్యార్థుల తల్లులు వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఆర్డీవో షేక్ ఆయిషా, గవర డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత చదువులకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అందుకు అవసరమైన సూచనలను ఉపాధ్యాయులు ఇవ్వాలన్నారు. విద్యా రంగానికి ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యా రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశాల్లో మాల కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేశ్, జనసేన నాయకుడు తాడి రామకృష్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.


కశింకోట బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

తిలకించారు. కాగా ఒకేషనల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం డీపీఎస్ స్కూలులో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే తాళపాలెం అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, తేగాడ కేజీబీవీ పాఠశాలల్లో ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎంపీడీవో రవికుమార్, సీఐ అల్లు స్వామి నాయుడు, ఎంఈవోలు సురేశ్ మూర్తి, కూటమి నేతలు గొంతిన శ్రీనివాసరావు, కాయల మురళీ, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్‌కుమార్, పెదపాటి కళ్యాణి, దాడి నాగరాజు, వేగి వెంకట్రావు పాల్గొన్నారు.


అనకాపల్లి పట్టణంలో విద్యార్థుల తల్లులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న బుద్ద నాగజగదీశ్వరరావు

తుమ్మపాలలో...

తుమ్మపాల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం పండగ వాతావరణంలో జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాఠశాలలన్నీ కళకళలాడాయి. మధ్యాహ్నం వారంతా కలిసి విందు భోజనాలు చేశారు. తుమ్మపాల జడ్పీహెచ్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయన్నారు. విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు సైతం దృష్టిసారించాలన్నారు. పట్టణ ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం నిర్మూలనకు విద్యార్థులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెతకంశెట్టి బలరాం, పంచాయతీ ఈవో సత్యప్రసాద్, గ్రామ నాయకులు ఆడారి గోవిందరావు, బొడ్డపాటి రాజారావు, వియ్యపు సింహాచలం, కొత్తపల్లి జయరాజ్, పంచదార్ల కన్నారావు, పన్నీరు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సబ్బవరంలో...

సబ్బవరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గులు పోటీలు, తల్లిదండ్రులుకు టగ్ ఆఫ్ వార్ పోటీలు ఏర్పాటు చేశారు. అలాగే విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. మధ్యాహ్నం సహ పంక్తి భోజనాలు ఆరగించారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్య అవినాభావ సంబంధం ఉండాలన్నారు. తల్లిదండ్రులు అనుక్షణం పిల్లలను పర్యవేక్షించాలని సూచించారు. నిజాయితీగా ఉండడం, విలువలు పాటించడం అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి, ఎంపీడీవో పద్మజ, హెచ్ఎం ఎస్.తిరుపతిరావు, ఎంఈవో లక్ష్మణరావు, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యులు బైలపూడి దేముడుబాబు, చైతన్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయి విద్యకు ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే కొణతాల

కశింకోట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత స్థాయి విద్య అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తొలి అడుగు వేసిందని, ఇందులో భాగంగానే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విద్యార్థులకు వరల్డ్ స్టాండర్డ్ విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి విద్యలో శిక్షణ ఇస్తామని తెలిపారు. విద్యార్థుల చదువులపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. హైస్కూలులో అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు శాలువా కప్పి సత్కరించారు. అలాగే పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని చెప్పారు. ముందుగా స్కూలు ఆవరణలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను, విన్యాసాలను

ఘనంగా గౌరీపరమేశ్వరుల అనుపోత్సవం



గౌరీపరమేశ్వరులను ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న దృశ్యం.... (ఇన్‌సెట్‌లో) చూపరులను ఆకట్టుకున్న పలు వేషధారణలు

కొత్తూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి పట్టణంలోని గవరపాలెంలో ప్రసిద్ధి చెందిన పీలా వారి గౌరీపరమేశ్వరుల అనుపు మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులకు ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాహనంపై అమ్మవారిని అలంకరణ చేశారు. పులి వేషాలు, కోబ్రా డ్యాన్సులు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వినాయక గౌరీ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కె.రఘునాథ్, శాశ్వత చైర్మన్ బి.శ్రీనివాసరావు, కార్యదర్శి బల్లమ్మనాయుడు, కోశాధికారి బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రంగవల్లుల పోటీలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్



అరకులో మాట్లాడుతున్న ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

- కలెక్టర్ దినేశ్‌కుమార్
- వైభవంగా మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు

కొయ్యూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థిలో ఏదో అంశంలో నైపుణ్యం ఉంటుందో దానిని గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తు ఉన్నతస్థానానికి ఎదుగుతారని కలెక్టరు దినేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలో డౌనూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం ప్రభుదాస్ అధ్యక్షతన నిర్వహించిన తల్లితండ్రులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కలెక్టరుకు పుష్పగుచ్ఛం అందచేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కలెక్టరు విద్యార్థులకు ప్రభుత్వం అందచేసిన హాలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులపై తల్లిదండ్రులకు ఏకాంత ప్రదేశంలో అవగాహన కల్పించడంపై అసహనం వ్యక్తం చేశారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఉ పాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థుల తల్లులకు నిర్వహించిన రంగవల్లుల పోటీలు, తండ్రులకు టగ్ అఫ్‌వార్ పోటీలనుపరిశీలించారు. విజేతలకు బహుమతులు అందచేశారు. పాఠశాలల్లో రూపకల్పన చేసిన మార్గదర్శిని కార్యక్రమంపై తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు విధిగా ప్రతీ శుక్రవారం విద్యార్థులకు కెరియర్‌పై తగిన గైడెన్స్ ఇవ్వాలన్నారు. పాఠశాలలకు క్రీడా మైదానం కావాలని జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు కలెక్టరు ను కోరారు. చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో బ్రహ్మాజీరావు, ఎంపీపీ బడుగు రమేష్‌బాబు, ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్, ఎంఈవో రాంబాబు, ఎస్ఐ కిషోర్‌వర్మ, ఏపీఎం సాధన, ఎంపీ డీవో ప్రసాద్, డిప్యూటీ తహసీల్దారు స్వామి, ఎంపీటీసీ అప్పారావు, సర్పంచ్ భవానీ, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, సీఐ వెంకటరమణ, మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ, పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో సంస్కరణ: పీవో అభిషేక్

పాడేరు: ప్రభుత్వ విద్యా సంస్థల్లో సంస్కరణలు దిశగా అడుగులు పడుతున్నాయని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ అన్నారు. మండలంలో గుత్తులపుట్టులోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మెగా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

'సూపర్ 50' ప్రత్యేక బోధనతో సత్ఫలితాలు....

ఎంపిక చేసిన పదో తరగతి విద్యార్థులకు గతేడాది సూపర్ 50 పేరిట ఇదే పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక బోధన సత్ఫలితాలిచ్చిందని పీవో అభిషేక్ ఆనందం వ్యక్తం చేశారు. బాలికలకు గుత్తులపుట్టులో, బాలురకు దిగువ మోదాపుట్టు ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక బోధన అందించామని వారంతా టెన్త్‌తో చక్కని ప్రతిభ చూపించారన్నారు. అలాగే టెన్త్, ఇంటర్, డిగ్రీ చదువులతో పాటు భవిష్యత్తులో ఏమి చేయాలనే విషయాలపై గిరిజన విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మార్గదర్శిని పేరిట కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఐటీడీఏ పీవో, డీఎంహెచ్‌వో జమాల్‌బాషా భోజనాలు వడ్డించారు. అలాగే వివిధ ఆట పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సమగ్ర విద్యా ప్రగతి కార్డులు, హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్యారోగ్యశాఖాధికారులు, టీడబ్ల్యూ ఇన్‌చార్జి డీడీ వెంకటరమణ పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: డుంబ్రిగుడ ప్రభుత్వబాలురు ఆశ్రమ పాఠశాలలో టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, కించుమండలో అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరావు విద్యార్థులు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలకు హాజరయ్యారు. బాలురు ఆశ్రమ పాఠశాలలో స్థానిక ఎస్ఐ పాపినాయుడు డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యాలగుడ ఎంపీపీ పాఠశాలలో జిల్లా ప్రధాన ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో చిన్నారులు పలు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఎంపీటీసీ గీత, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, సర్పంచులు, నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు ప్రాథమిక విద్య పునాది: జడ్పీ చైర్‌పర్సన్

పెదబయలు: ప్రాథమిక విద్యను మెరుగు పరచడం ద్వారానే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. శనివారం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. సీతగుంట వద్ద గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో సుభద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రాథమిక విద్య పునాది అన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ రంగారావు, ఎంఈవోలు కృష్ణమూర్తి, పుష్పజోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట; తల్లి దండ్రులు తమ పిల్లలు భవిష్యత్తుపై మరింత శ్రద్ధ చూపించాలని స్థానిక సీఐ నాయుడు తెలిపారు శనివారం మండల కేంద్రంలోని ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవుల్లో విద్యార్థుల నడవడిక పర్యవేక్షించాలన్నారు. బాల్య వివాహాలు లేకుండా తల్లిదండ్రులు చూడాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓలు చెల్లయ్య, ఈశ్వరరారావు, హెచ్‌ఎంలు బాకురు రమాదేవి, ఉపాధ్యాయులు మీనాకుమారి, బాలజీ ఎం. కొండమ్మ, కె. పద్మ ఎ.లక్ష్మీ, పీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగులలో ...

జి.మాడుగుల : మండలంలో 202 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలు "నిర్వహించినట్లు ఎంఈవో బాబురావు పడాల్ తెలిపారు. ఈ సందర్భంగా కోరాపల్లిలో జరిగిన సమావేశంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మాణిక్యం సమిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసించేది విద్య ఒక్కటేనని విద్యార్థులకు సూచించారు. పిల్లల చదువుల విషయంలో గురువులతో పాటు తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు బహుతులపాటు తన సొంత ఖర్చుతో వాటర్ కేన్ బహుకరించారు. అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు నాయకులు పాల్గొన్నారు.

సీలేరులో..

సీలేరు : స్థానిక జిల్లా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, బాలుర గురుకుల పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాల, ధారకొండ ఆశ్రమ పాఠశాలలో పేరెంట్స్ సమావేశం సందడిగా జరిగాయి. సర్పంచ్ పి దుర్గు, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు పలు ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగభూషణం, గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ బుచ్చిబాబు, బాలకల పాఠశాల ఇన్‌చార్జి పీఎస్ శకుంతల, కూటమి నాయకులు సీహెచ్ రాము, గోవింద్ బాలు, అప్పలరాజు తదితర్లు పాల్గొన్నారు.

పిల్లలను పాఠశాలకు పంపాలి:ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర

అరకులోయ: అరకులోయ పట్టణంలో సీఏహెచ్ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎల్‌బీ దయానిధి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్, సియారి దొన్నుదొర పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో బడిఈడు పిల్లంతా పాఠశాలల్లో చేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అరకులోయలో కంఠబౌంసుగుడ జీటీడబ్ల్యూఎస్ బాలికల ఆశ్రమోన్నత జరిగిన సమావేశంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు పాల్గొన్నారు. రవ్వలగుడ జీటీడబ్ల్యూ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కెందూ పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఎ.లవరాజు పాల్గొని మాట్లాడారు. పూర్వ విద్యార్థి రిటైర్డు టీచర్ సుబ్బారావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పాపారావు, బాలమ్మ తదితరులను సన్మానించారు. ఈ సమావేశంలో 550 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడిలేని నాణ్యమైన విద్యాబోధన విద్యార్థులకు అందుతుందని స్థానిక తహసీల్దార్ రవి కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు(పీటీఎం)లు జరిగాయి. చౌడుపల్లి ఎంపీయూపీ పాఠశాలకు హాజరైన తహసీల్దార్ తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలకు హాజరైన టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడారు. బాలూర ఆశ్రమ పాఠశాల-1లో హాజరైన ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. పెదబరడ బాలూర ఆశ్రమ పాఠశాలలో ఏటీడబ్ల్యూవో జయ నాగలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి పాల్గొన్నారు. శివారు కుడుముసారి, బలపం, వేలంజువ్వి, రాళ్లగెడ్డ, నక్కమెట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ఎంఈవో పనసల ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కల్యాణ్‌రామ్ పాల్గొన్నారు. గెంజిగెడ్డ ఎంపీపీ, వంగసార బాలికలు, చింతపల్లి బాలూర-2, లంబసింగి పాఠశాలల్లో హెచ్‌ఎంలు వసుపరి అరుణ కుమారి, పలాసి ప్రసాదరావు, పండన్న, వీరభద్రరావు ఆధ్వర్యంలో సమావేశాలు జరిగాయి. తల్లిదండ్రులు, విద్యార్థులకు ఆటలను ఆడించారు. ప్రధానోపాధ్యాయులు కుడుముల కాంతారావు, జేపీ కొండలరావు, సాగిన రామరాజు పడాల్, సీడీపీవో జీవీ రమణ, ఏసీడీపీవో రామలక్ష్మి, నాయకులు రీమల ఆనందరావు, నాగ భూషణం, దేపూరి వెంగలయ్య, అభ్యుదయ రైతు కరుణానిధి, సర్పంచ్ లలిత పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధిలో..

గూడెంకొత్తవీధి: ఆడపిల్లలను తల్లిదండ్రులు ఉన్నత చదువలు చదివించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సూర్యలక్ష్మి అన్నారు. రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాల సమావేశానికి హాజరైన పీడీ మాట్లాడారు. ఏకలవ్య బాలికల గురుకుల కళాశాలలో ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. జర్రెల ఆశ్రమ పాఠశాలలో ఏవో మాట్లాడారు. జీకేవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యాధికారి పసుపులేటి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీఐ వర ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ఎంపీ రమణ, సీడీపీవో లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాల, బాలికల పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాసుభద్ర పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో క్రిష్ణమూర్తి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని బాలికల-1 హెచ్‌ఎం వీమలకుమారి, బాలికల-2లోని హెచ్‌ఎం మంగమ్మ, భీంపోల్‌లోని హెచ్‌ఎం ఉషారాణి, కొత్తవలసలోని హెచ్‌ఎం అప్పలస్వామి ఆధ్వర్యంలోని పీటీఎం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పాడేరురూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఎంఈవో -1 ఎస్.విశ్వప్రసాద్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు స్పందించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. సీఐ డి.దీనబందు ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం సర్పంచ్, సుబ్బారావు, సీఐ దీనబందులను ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్ వంతాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సన్మానించారు. సహపంక్తి భోజనాలు చేశారు. లింగాపుట్టు ఎంపీపీ స్కూల్లో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ వంజంగి త్రినాథరావునాయుడు పాల్గొన్నారు. లగిశపల్లి జీయూపీ స్కూల్లో విద్యా కమిటీ చైర్మన్ లకే అయ్యప్పపాత్రుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ లకే పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఎల్.రామకృష్ణపాత్రుడులను పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావులను సన్మానించారు. గుత్తులపుట్టులోని సమావేశంలో ఎంఈవో - 2 సీహెచ్.సరస్వతీదేవి పాల్గొన్నారు.అనంతరం దబ్బాపుట్టు పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆమె అక్కడ సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబూరావు పడాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాడేరు సర్పంచ్ ఉషారాణి

జీసీసీ చైర్మన్ రూ.20 వేల వితరణ

అనంతగిరి: ముఖ్యమంత్రి చంద్రబాబు 2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషిచేస్తున్నారని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిలకలగెడ్డ ఆశ్రమ బాలురు పాఠశాలలో జరిగిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులు పలు సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు పలు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ...గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కోరుతామన్నారు. అనంతరం పాఠశాలకు అభివృద్ధికి తనవంతుగా రూ.20వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలోని ఎంపీపీ శెట్టి నీలవేణి,



ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్

సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మితుల, ఎస్ఎంసీ చైర్మన్ ఎర్రయ్యమ్మ, హెచ్‌ఎం సిమోన్, వార్డెన్ గాసీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎ.బుజ్జిబాబు, నాయకులు టి.ఆనందరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కె.అప్పారావు, సుశీల, నిర్మల, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, నరేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

సంకల్పానికి కట్టుబడి

- పాఠశాలకు అదనపు భవన నిర్మాణానికి చేయి చేయి కలిపిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు
- సొంత నిధులతో నిర్మాణం
- తీరిన విద్యార్థుల కష్టాలు



పాఠశాల భవనం ప్రారంభిస్తున్న ఎంపీడీవో శ్రీహర్షసాయి



నిర్మించిన అదనపు తరగతి భవనం

ముంచంగిపుట్టు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): చాలీచాలని తరగతి గదుల్లో 100 మంది చిన్నారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. వీరి కష్టాలను చూసి పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు చేయిచేయి కలిపారు. సొంత నిధులు వెచ్చించి అదనపు పాఠశాల భవనాన్ని నిర్మించి సమస్యకు పరిష్కారాన్ని చూపారు. మండల పరిధి జోలాపుట్టు పంచాయతీ బొండ్రుగూడ గ్రామస్థులు ఆదర్శంగా నిలిచారు. ఈ అంశానికి సంబంధించి వివరాలివి.. గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తరగతి గదుల సమస్య ఎదుర్కొన్నారు. రెండు భవనాల్లో కూర్చునేందుకు వీలుకాని పరిస్థితి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు రూ.73 వేలు సమకూర్చగా, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.సురేశ్‌బాబు సుమారు రూ. 2 లక్షలు, మిగిలిన ఉపాధ్యాయులు సు మారు రూ.27 వేల చొప్పున అందించారు. ఈ సొమ్ముతో అదనపు తరగతి భవనం నిర్మించారు. దీంతో విద్యార్థులకు భవన సమస్య తీరింది. ఈ నూతన భవనాన్ని ఎంపీడీవో శ్రీసాయిహర్ష, ఎంఈవో కృష్ణమూర్తి, సర్పంచ్ నీలకంఠం చేతుల మీదుగా శనివారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సొంతంగా అదనపు తరగతి నిర్మించిన బొండ్రుగూడ గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచారన్నారు. హెచ్ ఎం రాజుపడాల్, ఎంపీటీసీ కమల, వైసీపీనేత జగబంధు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొత్తపల్లి జలపాతం సుందరీకరణ పనులు వేగవంతం: పీవో

జి.మాడుగుల, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి జలపాతం సుందరీకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ అధికారులకు ఆదేశించారు. జలపాతం ఆవరణలో జరుగుతున్న పనులకు శనివారం ఆయన పరిశీలించారు. వ్యూపాంట్, పార్కింగ్ ఏరియాలో టిక్కెట్ కౌంటర్, నూతన గేట్ తదితర సుందరీకరణ పనులు వేగవంతం చేసి అందుబాటులోకి తేవాలన్నారు. పీవో వెంట ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్చరీలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థి దేశాయ్ ని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భరత్‌కుమార్ నాయక్

అరకులోయ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఆర్చరీ పోటీల్లో అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎస్.దేశాయ్ ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.భరత్‌కుమార్‌నాయక్ తెలిపారు. నవంబరు 28న ఏయూ లో ఇంటర్ కలిగేట్ కామ్ యూనివర్సిటీ స్థాయిలో జరిగిన ఎంపిక పోటీల్లో దేశాయ్ ప్రతిభ చూపాడరన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్, ఎన్‌సీసీ పీవోలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో పోటీల్లో బాగా ఆడి బంగారు పతకం సాదించాలన్నారు. కళాశాల ఐక్యూఏసీకో ఆర్డినేటర్ డాక్టర్ పి.కొండబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.పుష్పరాజ్, స్పోర్ట్సు ఇన్‌చార్జి నాగబాబు, పీడీ అప్పారావు, ఎన్‌ఎస్ఎస్ పీవోలు విజయలక్ష్మి, అనితకుమారి పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి




కావిడి ఊరేగింపులో అయ్యప్పస్వాములు

సీలేరు, డిసెంబరు 7, (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం సీలేరులో శనివారం స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో సుబ్రమణ్య షష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు, పెద్దలు పాల కావిడిలతో గ్రామం నుంచి ఊరేగింపుగా భజనలు చేసుకుంటూ అయ్యప్పస్వామి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ఆలయ అర్చకులు దాము, గురుస్వామి కాశీ ఆధ్వర్యంలో సుబ్రమణ్యం స్వామికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో సుబ్రమణ్యస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రాంగణంలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

ఐటీడీఏ కాఫీ విభాగం ఏడీ అశోక్ హఠాన్మరణం

పాడేరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఐటీడీఏ కాఫీ విభాగంగా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.అశోక్ (56) శనివారం సాయంత్రం హఠాన్మరణం పొందారు. ఇక్కడి కాఫీ ఏడీగా పని చేస్తున్న ఆయనకు నాలుగు రోజుల క్రితం ఛాతిలో నొప్పిరావడంతో వెంటనే స్వస్థలం విజయవాడ వెళ్లి ఆస్పత్రి లో చేరారు. గుండె సంబంధ సమస్య ఉందని గుర్తించిన వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తూ వచ్చారు. ఈ క్రమం లో శనివారం సాయంత్రం ఆయన ప్రాణాలు విడిచారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న ఐటీడీఏ పీవో అభిషేక్, ఏపీవోలు వీఎస్ ప్రభాకరరావు, ఎం.వెంకటేశ్వరరావు, ఏవో హేమలత, జిల్లా ఉద్యానవనాధికారి రమేశ్‌కుమార్‌రావు, తదితరులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

వంజంగిలో పర్యాటకుల సందడి



వంజంగి మేఘాల పర్వతంపై పర్యాటకుల సందడి

పాడేరురూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రముఖ పర్యాట కేంద్రం వంజంగి మేఘాల ప్రాంతాన్ని తిలకించేందుకు పర్యాటకుల శనివారం భారీగా తరలి వచ్చారు. వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిమంది పర్యాటకులు పాడేరుకు శుక్రవారం సాయంత్రమే చేరుకున్నారు. రాత్రి బస చేసి శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో మేఘాల కొండపైకి చేరుకొని ప్రకృతి అందాలను ఆస్వాదించారు. పాల సముద్రాన్ని తలపించే మంచు మేఘాలు, సూర్యోదయం వేళ భానుడిని చూసి మంత్రముగ్ధులయ్యారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో పాడేరు పట్టణంలోని టిఫిన్, భోజన హోటల్స్ రద్దీగా మారాయి. సెయింట్స్ స్కూల్ జంక్షన్ నుంచి అంబేడ్కర్ కూడలి మీదుగా అరకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎస్ఐ సూర్యనారాయణ పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు.

రిఫర్ చేసిన రోగి ఆరోగ్య స్థితి గతులు నమోదు చేయాలి: కలెక్టర్

కొయ్యూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): డౌనూరు పర్యటనలో భాగంగా కలెక్టరు దినేశ్‌కుమార్ గ్రామంలోని పీహెచ్‌సీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. రికార్డుల నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్‌సీకు వచ్చిన రోగులను సీహెచ్‌సీలకు రిఫర్ చేస్తే ఎందుకు పంపిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటీ అన్న వివరాలు విధిగా కేర్‌షీట్‌తో పాటు రిజిష్టర్‌లో నమోదు చేయాలని వైద్యాధికారి ప్రసాద్‌తో పాలు సిబ్బందికి కలెక్టరు సూచించారు. హెచ్‌డీఎఫ్ నిదులు వినియోగంపై ఆరా తీశారు. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీ ఆవరణలో తాగునీటి వసతికు వీలుగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ అప్పారావు కోరగా అందుకు వీలుగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీడీవో ఇంజనీరింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

పాడేరురూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పాడేరులోని ఏకలవ్య విద్యాలయంలో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన పాఠశాల ఉద్యోగి (అటెండర్)ని కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పి.సూర్యారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, బీజేవైఎం నాయకులు, గిరిజన సంఘం మహిళా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన పాఠశాలలో జరిగిన సంఘటనపై పాఠశాల యాజమాన్యం నోరుమెదపకపోవడం విచారకమన్నారు. పాఠశాలల యాజమాన్యం, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైమావతి, జి.నాగార్జున, టి.యోగి, పి.మోహన్, బుజ్జిబాబు, శివాజీ, సాయి, శేఖర్ పాల్గొన్నారు.

బావిలో పడి పశువు మృతి

గూడెంకొత్తవీధి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక కేంద్ర కాఫీ బోర్డు కార్యాలయ ప్రాంగణంలో ఓ పాడుబడిన బావిలో పడి పశువు మృతి చెందింది. వివరాలివి.. మాలివీధికి చెందిన కొర్ర ముకుందకు చెందిన పశువు శుక్రవారం సాయంత్రం నుంచి కనిపించడంలేదు. దీంతో స్థానికులు పరిసర ప్రాంతాలను పరిశీలించగా కాఫీ బోర్టు ప్రాంగణంలోనున్న బావి వద్ద పడి మృతి చెందినట్టు గుర్తించారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: డీఎస్పీ



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్, ప్రిన్సిపాల్ రామేశ్వరం తదితరులు

చింతపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్ అన్నారు. శనివారం స్థానిక గురుకుల కళాశాలలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు సరదాకోసమని వ్యసనాలకు బారిన పడుతున్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి సాగు, రవాణా విద్యార్థులు సహకరించరాదన్నారు. వీటిలో పట్టుబడితే కేసుల్లో ఇరుక్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థి దశలో తప్పటడుగులు వేస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోతుందన్నారు. ఈకార్యక్రమంలో సీఐ ఎం. వినోద్‌బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రామేశ్వరం పాల్గొన్నారు.

సీలేరు: జీకేవీధి మండలం సీలేరు ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో శనివారం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్య క్రమం నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాల, జూనియర్ కాలేజీల్లో ఎస్ఐ విద్యార్థులో ఈ సందర్భంగా సమావేశం నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ వైట్నర్, దగ్గు మందులు వంటి వి వాడకం ద్వారా జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. మత్తు వ్యసనం బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యార్థి దశలో చదువు, ఆటపాటలపై దృష్టి సారించానన్నారు. ఆకతాయిలు ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకు రావాలని ఎస్ఐ సూచించారు. ఈ జూనియర్ కాలేజీ ప్రిన్స్‌పాల్ శంకరరావు, ఎన్‌ఎస్ఎస్ పీఓ శ్రీను, లెక్చరర్ సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: పట్టణంలో కంటబౌంసుగుడ జీటీడబ్ల్యూఎస్ బాలురు ఆశ్రమోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో పేరిట అవగాహన కార్యక్రమంను సీఐ హిమగిరి, తహసీల్దార్ ఎంవీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి.డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. గంజాయి సాగు నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ విద్యార్థులు, తల్లిదండ్రులతోడ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞచేయించారు.ఈకార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎల్‌బి.దయానిధి, మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి'

అనంతగిరి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వాల నమోదు వేగవంతం చేయలని నాయకులు, కార్యకర్తలకు జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని చిలకలగెడ్డలో శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వాల నమోదు గుర్తింపు మాత్రమే కాదని, ప్రతి కార్యకర్త, నాయకులు కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. సభ్యత్వ నమోదు చేసిన ప్రతి ఒక్కరికీ బీమా వర్తిస్తుందని తెలిపారు. సభ్యత్వాల నమోదు లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈ కార్యకర్తల కోసం ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీనేనని అన్నారు. ఈ కార్యక్రమంలోని ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎ.బుజ్జిబాబు, నాయకులు టి.ఆనందరావు, శ్యామ్, దేముడు, నూకరాజు, సుందరరావు, మత్స్యరాజు, సన్నిబాబు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే పంచకర్ల

మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం..

▸▸ వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ విజయకృష్ణన్

పరవాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వినియోగానికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదకరమని తెలియజేస్తూ జిల్లా పోలీస్ శాఖ ముద్రించిన వాల్‌పోస్టర్లను శనివారం తానాం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె ఆవిష్కరించారు. మత్తు పదార్థాల జోలికి పోవద్దంటూ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, పరవాడ సీఐ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

▸▸ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా, పోలీసులు, విద్యార్థులు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా పిలుపునిచ్చారు. మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌లో భాగంగా శనివారం జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా ప్రాణాపాయం తలెత్తే ప్రమాదం ఉందన్నారు 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని విద్యార్థులతో పలికించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్మడం, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబరు 1972కు సమాచారం అందజేయాలని, అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాల ఉచ్చులో పడితే 1930 నంబరుకు ఫిర్యాదు చేస్తే బాధితుల నగదు పోకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు వాడొద్దంటూ ప్రతిజ్ఞ చేయడంతో పాటు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి, సీఐలు, ఎస్‌ఐలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి

నర్సీపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సుబ్రహ్మణ్య షష్ఠిని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మార్గశిర మాసంలో వచ్చే శుద్ధ షష్ఠిని సుబ్రహ్మణ్యేశ్వరుని జన్మదినంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా స్వామి వారిని పూజిస్తే అన్ని అటంకాలు పోతాయని భక్తుల విశ్వాసం. శనివారం శారదానగర్‌లోని వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, బలిఘట్టం ఉత్తరవాహిణి తీరంలోని దత్తాశ్రమంలో సుబ్రహ్మణ్యస్వామికి సామూహిక వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి శారదానగర్‌లోని ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

▸▸ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు





మాకవరపాలెం: మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు... నాతవరం: విద్యార్థులకు ప్రగతి కార్డులు అందిస్తున్న స్పీకర్

మాకవరపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాలయ అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం స్థానిక హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదైనా సబ్జక్టులో విద్యార్థి వెనుకబడి ఉంటే ఆ అంశంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. పిల్లలను టీవీ, ఫోన్లకు దూరంగా ఉంచేందుకు సమయ పట్టిక అమలు చేయాలని సూచించారు. గ్రామీణ విద్యార్థులను తక్కువ అంచనా వేయకూడదన్నారు. జడ్పీ హైస్కూళ్లకు అవసరమైన ఫర్నిచర్, మౌలిక సదుపాయాలను సీఎస్ఆర్ గ్రాంట్ ద్వారా అందజేస్తామన్నారు. అనంతరం పాఠశాలల్లో క్రీడా ఆటల కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డీవో వీవీ.రమణ, మండల ప్రత్యేకాధికారి రామ్మోహనరావు, తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంఈవో మూర్తి, హైస్కూల్ హెచ్‌ఎం అచ్యుత్‌రామయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై.పాత్రుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రుత్తల శేషుకుమార్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఎ.రామునాయుడు, బీజేపీ నాయకులు అడిగర్ల రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతి కోసం పనిచేయండి

నాతవరం: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జీతాల కోసం కాకుండా విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కోసం పనిచేస్తూ మెరుగైన ఫలితాలు సాధించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. డి.యర్రవరం ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గుర్తించి, వారు కూడా చదువులో రాణించడానికి ప్రత్యేక దృష్టిసారించాని కోరారు. ఎంత బీజీగా ఉన్నా తల్లిదండ్రులు పాఠశాలలో తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి ప్రగతి రిపోర్టు ఎలా ఉందనే అంశాలను పరిశీలించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు కార్డులు అందజేశారు. ఎంబీపట్నం హైస్కూల్‌లో ఎస్‌ఐ భీమరాజు మత్తు పదార్థాలకు దూరంగా ఉండ లంటూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో వీవీ రమణ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఎస్.వెంకటరమణ, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర, మాజీ ఎంపీపీలు విజయ్‌కుమార్, ఎస్.సన్యాసిదేముడు, తాండవ కమిటీ మాజీ ఛైర్మన్ పి.కొండబాబు, తెలుగుమహిళ మండల అధ్యక్షురాలు సత్యవతి, బీజేపీ నాయకులు సూర్యనారాయణ, ఎల్.వెంకటరమణ, తహసీల్దార్ వేణుగోపాల్, ప్రత్యేకాధికారి నాగశిరీసా, హెచ్‌ఎం కుమారి పాల్గొన్నారు.

నర్సీపట్నంలో...

నర్సీపట్నం: మునిసిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండగలా జరిగింది. బడి ప్రవేశ మార్గం నుంచి మామిడి తోరణాలు, అరటి చెట్లు, గంగవళ్లులతో అలంకరించారు. పిల్లల తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. ఎరకన్నపాలెం పాఠశాలలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మునిసిపాలిటీలోని పలు పాఠశాలల్లో కౌన్సిలర్ పద్మావతి పాల్గొన్నారు.

గొలుగొండలో...

గొలుగొండ: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే పట్టుదలతో చదవాలని ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, గురకుల కళాశాలల్లో శనివారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. తల్లిదండ్రులు పిల్లలను దండిస్తేనే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని ఎస్‌ఐ రామారావు చెప్పారు.కార్యక్రమంలో హెచ్‌ఎం సరోజిని, ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు వెంకట గిరిబాబు, పాఠశాలల ఛైర్మన్లు జి.మురళి, చంటి, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేటలో...

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం, పాతకృష్ణాదేవిపేట, కొంగసింగి, చోద్యం గ్రామాల్లో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. ఏఎల్‌పురంలో తల్లిదండ్రులతో ఆటలు ఆడించడంతో పాటు విద్యార్థుల స్థితిగతులను వివరించారు. కృష్ణాదేవిపేట ఎస్‌ఐ వై.తారకేశ్వరరావు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు తారకవేణుగోపాల్, సర్పంచ్ ఎల్.సజాత, ఎంపీటీసీ సభ్యులు బుల్లిప్రసాద్, కృష్ణ, ఎంఈవో-2 మూర్తి, వైద్యుడు హరిప్రవీణ్, హెచ్ ఎంలు శ్రీనివాసరావు, వరలక్ష్మి, శ్రీను పాల్గొన్నారు.





నర్సీపట్నం: తురకబడిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం... గొలుగొండ: జోగంపేటలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు

మంత్రి లోకేశ్‌కు సాదర స్వాగతం

అనకాపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్‌కు జిల్లా టీడీపీ నాయకులు సాదర స్వాగతం పలికారు. శనివారం విశాఖపట్నం విమానాశ్రయంలో లోకేశ్‌ను మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, వెలమ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్‌లు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగం పలికారు.



నారా లోకేశ్‌కు స్వాగతం పలుకుతున్న బుద్ద నాగజగదీశ్వరరావు, పీవీజీ కుమార్ తదితరులు



దత్తత తీసుకున్న విద్యార్థితో చిరంజీవి

పేద విద్యార్థిని దత్తత తీసుకున్న టీడీపీ మండల నేత చిరంజీవి

మాకవరపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో మునిడిపాలెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి దత్తత తీసుకున్నట్టు ప్రకటించారు. మునిడిపాలెం గ్రామానికి చెందిన ఇటంసెట్టి రవి చదువులో రాణిస్తున్నప్పటికీ ఆర్థిక స్థోమత లేదన్నారు. బూరుగుపాలెం హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడని, పదో తరగతి వరకు తానే చదివిస్తానని ఆయన ప్రకటన చేశారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయింపు

చోడవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.270 కోట్ల బడ్జెట్ కేటాయిస్తూ సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడంపై నియోజకవర్గ గణేశ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఉపాధ్యాయుల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు హయాంలోనే మళ్లీ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు పూర్వ వైభవం వచ్చేలా కృషి జరుగుతుందన్నారు. బడ్జెట్ కేటాయించిన సీఎం చంద్రబాబుకు బ్రాహ్మణులంతా రుణపడి ఉంటారన్నారు.

గబ్బాడ డిపోలో అవకతవకలపై హైకోర్టులో పిల్



సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్

నర్సీపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గబ్బాడ డిపోలో జరిగిన ఇసుక అవకతవకలపై హైకోర్టులో పిల్ వేశామని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేశ్ స్పష్టం చేశారు. శనివారం తన నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అక్టోబరు 19న గబ్బాడ డిపోలోని ఇసుక రెండు 40 టన్నుల లారీలతో అక్రమంగా తరలిపోయిందని ఆరోపించారు. లారీల మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీసీ ఫుటేజీలు, అక్టోబరు 19 నుంచి నవంబరు 12 వరకు ఇసుక బుకింగ్ వివరాలు, లోడింగ్ చేసిన రెండు లారీలకు అనుమతులపై ఆర్టీఐ చట్టం ప్రకారం మైనింగ్ ఏడీ, తహసీల్దార్‌ను సమాచారం కోరినట్టు చెప్పారు. ప్రస్తుతత పనులు వైసీపీ ప్రభుత్వంలో మంజూరు చేసినవేనని తెలిపారు.

పల్లకిలో వధూవరుల ఊరేగింపు



చినపాచిలలో పల్లకిలో వెళ్తున్న వధూవరులు

రావికమతం, డిసెంబరు 7, (ఆంధ్రజ్యోతి): పాత సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ పల్లకిలో చినపాచిల గ్రామంలో వధూవరులను ఊరేగించారు. గ్రామానికి చెందిన సాసుబిల్లి సత్యారావు, పరదేశమ్మ కుమారుడు నాగేశ్వరావుకు గ్రామంలోని తర్రా సత్యారావు, వెంకట సత్యకుమారి దంపతుల కుమార్తె అరుణకు శనివారం వివాహమైంది. ప్రస్తుతం కనుమరుగైపోయిన సంప్రదాయం పల్లకిలో పెండ్లి కూతురు, కుమారులను పుర వీధుల్లో ఊరేగించారు. పల్లకి ముందు మహిళల జానపద నృత్యాలు, కోలాటాలతో ఆకట్టుకున్నాయి.

పంట కోతల్లో మెలకువలు పాటించండి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు

దేవరాపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాశీపురంలో వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు శనివారం పరిశీలించారు. అమర 1064 పంట కోత ప్రయోగం చేయగా, 13.370 గ్రాములు దిగుబడి వచ్చినట్టు గుర్తించారు. మినుము, పెసర విత్తనాలు వేసిన వారు ఫసల్ బీమా చేయించాలన్నారు. ఏవో ఎల్.వై.కాంతమ్మ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లం పులుసు ధ్వంసం



గుస్నెంపూడిలో బెల్లంపులుసును పారబోస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

చోడవరం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): బుచ్చెయ్యపేట మండలంలోని గుస్నెంపూడి శివారున సరుగుడు తోటల్లో సారా బట్టీలపై శనివారం ఎక్సైజ్ సీ ఐ కేవీపీ నాయుడు, ఎస్ ఐ శేఖరం ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో ఐదు డ్రమ్ములలో నిల్వ ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లం పులుసు ధ్వంసం చేశారు. సిబ్బందిని చూసిన తయారీదారులు పారిపోయారని, ఎస్ ఐ శేఖరం తెలిపారు. ఈ దాడిలో హెచ్‌సీ అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, ఆలయ కమిటీ సభ్యులు

చోడవరం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయంలో శనివారం సుబ్రహ్మణస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు చలపతి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ క మిటీ ఛైర్మన్ గూనూరు సురేష్, కమిటీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. టీడీపీ నాయకులు గూనూరు మల్లునాయుడు, పెదబాబు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, సకురు కోటేశ్వరరావు, సేనాపతి శ్రీనివాసరావు, గూ నూరు అచ్చిబాబు, నేమాల హరి పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: మాడుగులలో స్థానిక పార్థ సారథి స్వామి ఆలయ ప్రాంగణంలో సుబ్రమణ్యేశ్వరస్వామి షష్ఠి పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. దుక్కా రమణారెడ్డి ఆధ్వర్యంలో అన్నసమారాధన చేశారు. కేజేపురం జంక్షన్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రాపేటి రామకొండారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కళ్యాణం..



పూజల్లో అయ్యప్పస్వాములు

రావికమతం: శ్రీవల్లీ దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారికి కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: సుబ్రహ్మణ్యం షష్ఠి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామికి కోటపాడు శివాలయ పీఠం అయ్యప్పస్వాములు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు న్వహించారు. రాణీ భైరవ వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, పూలాభిషేకం, పాలాభిషేకాలు నిర్వహించారు. గురుస్వాములు భూపతి అప్పలరాజు, బండారు ముత్యాలనాయుడు, శివస్వాములు, భవానీలు పాల్గొన్నారు.



చోడవరంలో ఎమ్మెల్యే రాజును సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ బోధన

▸▸ మెగా పేరెంట్ టీచర్స్ మీట్‌లో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు

చోడవరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన బోధనతో పాటు ప్రభుత్వపరంగా ఎన్నో సౌకర్యాలు అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు తెలిపారు. శనివారం మండలంలోని కొత్తూరు జడ్పీ బాలికల హైస్కూల్, లక్ష్మీపురం హై స్కూల్స్‌లో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్‌మీట్‌లో విద్యార్థులు తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, నాణ్యత కలిగిన మధ్యాహ్నభోజనం అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని తాను పైకివచ్చానని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న దృక్పథం మార్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోనే తొమ్మిది బాలికల హాస్టల్స్ రూ. 2 కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్టు ప్రకటించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లులకు ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈవో కె. సింహాచలం, హెచ్ ఎం రామిరెడ్డి, సీఐ అప్పలరాజు, తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లునాయుడు, నాయకులు మాజీఎంపీపీ పెదబాబు. సకురు కోటేశ్వరరావు, ఎంపీటీసీ రూపాదేవి, దివ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని 61 పాఠశాలల్లో శనివారం టీచర్స్ పేరెంట్స్ మెగా సమావేశాలు ఘనంగా నిర్వహించారు. రాయపురాజుపేటలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, సర్పంచ్ రామునాయుడు పాల్గొన్నారు. బాలికల హైస్కూల్‌లో నాయకులు సకురు కోటేశ్వరరావు తదితరులు తల్లులకు భోజనాలు వడ్డించారు. పట్టణంలోని కె.కాలనీలో హెచ్ ఎం గొల్లు శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ నేమాల హరి, ఎంపీటీసీ నాయుడు, వార్డుసభ్యులు తానారపు శ్రీను నేమాల ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చేతుల్లోనే పిల్లల భవిష్యత్తు: బండారు

మాడుగుల రూరల్: పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లో ఉంటుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం స్థానిక జడ్పీహైస్కూల్లో హెచ్‌ఎం బండారు ముత్యాలనాయుడు అధ్యక్షత వహించి నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాంఉ, మూ ఇతరత్ర వాటిని అందిస్తోందన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని బోధించాలన్నారు. పాఠశాలలో శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి అదనపు భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేని హెచ్‌ఎం కోరారు. అలాగే, మాడుగుల ప్రాంతంలో స్పోర్ట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, దంగేటి సూర్యారావు, ఎంపీడీవో అప్పారావు, ఎస్‌ఐ నారాయణరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రమేశ్, కూటమి నాయకులు పుప్పాల రమేశ్, రంజిత్ వర్మ, సూర్యనారాయణరాజు, రొబ్బా మహేశ్, ఈశ్వరరావు, కాశిబాబు, తదితరులు పాల్గొన్నారు.



దేవరాపల్లిలో నృత్యం చేస్తున్న కస్తూర్బా విద్యార్థినులు

కూటమి ప్రభుత్వం హయాంలోనే విద్యకు పెద్దపీట

రోలుగుంట: కూటమి ప్రభుత్వం హయాంలోనే ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగమ్మ, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎస్సై రామకృష్ణారావు, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ, సర్పంచ్ వరలక్ష్మి, హెచ్‌ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చదివించాలని ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన పీటీఎం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికంగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పలువురు తల్లిదండ్రులు ఎమ్మెల్యేను కోరారు. ఈఏడాది పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధిస్తే కళాశాల ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే మండలంలో విద్యార్థులు, తల్లులు ముగ్గులు వేశారు. స్థానిక ఎస్‌ఐ రఘువర్మ అపరిచితులు ఇచ్చే చాక్లెట్లు, స్వీట్లు తిను బండారాలు తినకూడని హెచ్చరించారు. అంతా సహ పంక్తి భోజనాలు చేశారు. పలు గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో సర్పంచ్‌లు,ఎంపిటీలు,పేరెంట్ కమిటీ ఛైర్మన్‌లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పండగ వాతావరణం

కె.కోటపాడు: మండలంలో ఉన్న 32 గ్రామ పంచాయతీల్లో పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావే శాలు పండుగలా జరిగాయి. ఎంఈవోలు కె. సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్ సందర్శించి సమావేశాల తీరును పరిశీలించారు. గొల్లలపాలెం కస్తూర్బా బాలికల పాఠశాల, కె.కోటపాడు, ఏ.కోడూరు, చౌడువాడ, పాతవలస, గొండుపాలెం, మేడిచర్ల, కొరువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి పూర్ణిమాదేవి, ఎంపీడీవో సాంబశివరావు సందర్శించారు. కె.కోటపాడు జరిగికార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ భాగ్యవతి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సమావేశాల్లో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడానికి అవకాశం ఉంటుందని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి కేవీఎస్ఎన్.మూర్తి అన్నారు. మండలంలో కేజీబీవీ కోనాం గిరిజన బాలుర పాఠశాల, మంచాల మోడల్‌స్కూల్, చీడికాడ, తురువోలు, అప్పలరాజుపురం జడ్పీ హైస్కూల్స్ తదితర పాఠశాలల్లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ముందుగా పాఠశాలల్లో సరస్వతీ విగ్రహాలకు పూజలుచేశారు. కేజీబీవీ, కోనాం గిరిజన బాలుర పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఆయా పాఠశాలల విద్యకమిటీ ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు చలుగు ఈశ్వరమ్మ, కొల్లి సూరి నాయుడు, గొల్లవిల్లి చిన్నమ్ములు, మట్టా అప్పారావు,ఎంపీడీవో వి.హేమసుందరరావు, తహసీల్దార్ వైవిఎస్.ప్రసాద్, ఉపాధ్యాయులు చలుగు జగన్నాధం, యువి. రమణమూర్తి, ఎంఈవోలు కె.బొంజుబాబు, బివి.రమణ, ఎస్‌ఐ వి.సతీష్ పాల్గొన్నారు. కేజీబీవీలో చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వీరిని అధికారులు ఆశీర్వదించారు.

దేవరాపల్లి: స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ సమావేశంలో మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి మాట్లాడారు. కాశీపురంలో మాడుగుల నియోజక ప్రత్యేక అధికారి బి.మోహనరావు పాల్గొన్నారు. బేతపూడి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంఈఓ పడాల్‌దాస్, ఉషారాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి సి.హెచ్ భువన మాధురి, సర్పంచ్‌లు లక్ష్మి, సబ్బవరపు పెంటమ్మ ఎంపీటీసీ మొల్లి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.



కేజీబీవీ బాలికలను ఆశీర్వదిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు



కె.కోటపాడులో మాట్లాడుతున్న తహసీల్దార్ భాగ్యవతి

సబ్‌మెరైన్ల కేంద్రంగా విశాఖ

ఇప్పటికే ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎస్ఎస్ అరిఘాత్ వంటి రెండో రకం సబ్‌మెరైన్ల తయారీ

- త్వరలో న్యూక్లియర్ పవర్ సబ్‌మెరైన్లు తయారీ
- నేడు సబ్‌మెరైన్ దినం


ఐఎన్ఎస్ కల్వరి సబ్‌మెరైన్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. సముద్రం వైపు నుంచి శత్రుమూకల దాడులను ఎదుర్కొనడంలో సబ్‌మెరైన్ల(జలాంతర్గాములు)ది ప్రత్యేక స్థానం. ఇవి పైకి కనిపించకుండా సముద్రం లోపల ప్రయాణిస్తూ శత్రువులపై దాడి చేస్తాయి. వీటి నిర్వహణ చాలా కష్టం.

భారత నౌకాదళం 1967 డిసెంబరు 8న మొదటి సబ్‌మెరైన్ 'ఐఎన్ఎస్ కల్వరిని' తన అమ్ములపొదిలో చేర్చుకుంది. అందుకని ఏటా డిసెంబరు 8న 'సబ్‌మెరైన్ దినం'గా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సబ్‌మెరైన్ల నిర్మాణంలో సాధించిన ప్రగతిని గుర్తుచేసుకోవడం కూడా ఇందులో ఓ భాగం. రష్యా సహకారంతో న్యూక్లియర్ సబ్‌మెరైన్ల తయారీకి శ్రీకారం చుట్టిన భారతదేశం ఇప్పుడు సొంతంగానే నిర్మించుకోగలుగుతోంది. అవి కూడా ఇక్కడ షిప్ బిల్డింగ్ సెంటర్‌లో నిర్మితం కావడం మరో విశేషం. దేశ సరిహద్దుల పహారాలో ఇవి చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తాయి.

తూర్పు నౌకాదళంలో సబ్‌మెరైన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఓ విభాగం ఉంది. దానిని 'ఐఎన్ఎస్ వీరబాహు'గా వ్యవహరిస్తున్నారు. తొలుత ఇది సముద్రంలో విధులు నిర్వహించే సబ్‌మెరైన్లకు అవసరమైన శిక్షణ, నిర్వహణ, ఆపరేషన్, లాజిస్టిక్స్ వంటి కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఉండేది. క్రమంగా సబ్‌మెరైన్ల సంఖ్య పెరగడంతో శిక్షణ బాధ్యతలను ఐఎన్ఎస్ శాతవాహనకు అప్పగించి, ఇతర వ్యవహారాలను మాత్రమే వీరబాహు చూస్తోంది. ఈ విభాగం తొలుత కెప్టెన్ స్థాయి అధ్వర్యంలో నడిచేది. సబ్‌మెరైన్ల సంఖ్యతో పాటు ప్రాధాన్యం కూడా పెరగడంతో కమొడోర్ స్థాయి అధికారి నిర్వహణలోకి మార్చారు. సబ్‌మెరైన్లు మూడు రకాలు. మొదటివి సంప్రదాయ సబ్‌మెరైన్లు. ఇవి డీజిల్, ఫ్యూయల్ సెల్స్‌తో నడుస్తాయి. తొలి తరంలో ఉపయోగించిన కల్వరి క్లాస్ సబ్‌మెరైన్లన్నీ ఆ కోవకు చెందినవే. సబ్‌మెరైన్ లాంచ్డ్ బాలిస్టిక్ మిస్సైల్ రెండో రకం. వీటిని ఎస్ఎస్‌బీఎన్ అంటారు. బాలిస్టిక్ మిస్సైళ్లు కే-5, కే-15లను వీటి నుంచి ప్రయోగిస్తారు. వీటిని విశాఖపట్నం కేంద్రంగా షిప్ బిల్డింగ్ సెంటర్‌లో తయారుచేస్తున్నారు. ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎస్ఎస్ అరిఘాత్ ఈ విభాగంలోకి వస్తాయి. షిప్ సబ్‌మెరైన్ న్యూక్లియర్ పవర్ (ఎస్ఎస్ఎన్) సబ్‌మెరైన్లు మూడో రకం. వీటి తయారీకి కేంద్రం ఇటీవలె గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు సుమారుగా రూ.40వేల కోట్లు కేటాయించారు. వీటిని కూడా విశాఖపట్నంలోనే తయారు చేయనున్నారు. విశాఖపట్నంలో వేలా, సింధుఘోష్ తరగతులకు చెందిన సబ్‌మెరైన్ స్క్వాడ్రన్లు ఉన్నాయి. వేలా తరగతిలో ఐదు, సింధుఘోష్‌లో ఎనిమిది వరకు సబ్‌మెరైన్లు ఉన్నాయి. ఇక అరిహంత్ తరగతిలో రెండు (అరిహంత్, అరిఘాత్) అందుబాటులో ఉన్నాయి. మరొకటి నిర్మాణంలో ఉంది.


అరిహంత్ సబ్‌మెరైన్


సబ్‌మెరైన్ల నిర్వహణ కేంద్రం ఐఎన్ఎస్ వీరబాహు

ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం చిత్రాలు


కట్టమంచి రామలింగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, తదితరులు

ఆర్కే బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ హాలులో శనివారం నిర్వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రాష్ట్ర ఐటీ మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్, పద్మశ్రీ డాక్టర్ ఆదినారాయణ రావు, జీఎంఆర్ గ్రూపు అధినేత గ్రంథి మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ ఎం.శ్రీభరత్, ఏయూ వీసీ శశిభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.


సావనీరు విడుదల చేస్తున్న మంత్రి లోకేశ్, గ్రంథి మల్లికార్జునరావు, తదితరులు


మంత్రి నారా లోకేశ్‌కు చిత్రపటాన్ని బహూకరిస్తున్న జీఎంఆర్ అధినేత గ్రంథి మల్లికార్జునరావు


విద్యార్థులతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్

దేవదాయ భూమికే ఎసరు!

- ఇదీ 'రాయల్ లైన్ ఐస్‌క్రీమ్ కంపెనీ' దందా
- లంకెలపాలెంలో పరదేశమ్మ ఆలయానికి 10.13 ఎకరాల భూమి
- అందులో కొంతకాలం కిందట ఐస్ క్రీమ్ కేంద్రం ఏర్పాటు
- 2021లో దేవదాయ శాఖ నోటీస్
- లీజుకు కావాలని స్వయంగా లేఖ రాసిన యాజమాన్యం
- ఇప్పుడు ఆ భూమి తమదేనంటూ న్యాయస్థానంలో కేసు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'ఆవు చేలో మేస్తే...దూడ గట్టున మేస్తుందా?' అన్నట్టుగా ఉంది విశాఖ డెయిరీ వ్యవహారం. విశాఖ డెయిరీ సహకార సంస్థగా ప్రారంభించి కంపెనీగా మార్చుకొని సొంత సంస్థగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సంస్థపై స్పీకర్ ఇటీవలె సభా సంఘాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిటీ విశాఖపట్నం వచ్చి విచారణ ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో డెయిరీ నిర్వాహకులు చేసిన ఘనకార్యం ఒకటి 'ఆంధ్రజ్యోతి' దృష్టికి వచ్చింది. ఆ కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి లంకెలపాలెంలో దేవదాయ శాఖ భూమిని ఐస్‌క్రీమ్ పార్లర్ నిర్వహణకు లీజుకు తీసుకొని, మూడేళ్లు కాగానే ఆ భూమి తనదేనంటూ హైకోర్టుకు వెళ్లారు. దీంతో దేవదాయ శాఖ షాక్‌గా గురైంది.

పరవాడ మండలం లంకెలపాలెం గ్రామంలో పరదేశమ్మ ఆలయానికి సర్వే నంబర్ 189లో 10.13 ఎకరాల భూమి ఉంది. ఖాళీగా ఉండడంతో కొందరు ఆక్రమించారు. ఆ విధంగానే విశాఖ డెయిరీ యాజమాన్యానికి చెందిన బంధువులు కూడా అందులో ఎకరా భూమి ఆక్రమించారు. మూడేళ్ల క్రితం దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన కాళింగిరి శాంతి నాటి వైసీపీ నాయకుల సూచనతో ఆ శాఖకు చెందిన భూములపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. ఈ క్రమంలో లంకెలపాలెంలో భూమి, అందులో ఆక్రమణలు బయటపడ్డాయి. అక్కడ ఎకరా భూమిలో 'రోయల్ లైన్ ఐస్‌క్రీమ్ ఎల్ఎల్‌పీ' పేరుతో విశాఖ డెయిరీ ఐస్‌క్రీమ్ కంపెనీ నడుపుతున్నారు. దానికి ఆర్‌వీవీ సతీశ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అది తమ భూమి అని, వెంటనే ఖాళీ చేయాలని 2021 అక్టోబరులో దేవదాయ శాఖ నోటీసు జారీ చేసింది. అయితే అది తమ వ్యాపారానికి చాలా అనుకూలమైన ప్రాంతమని, ఆ భూమి తమకు కావాలని, దీర్ఘకాలిక లీజుకు ఇవ్వాలని సతీశ్ నాటి అసిస్టెంట్ కమిషనర్‌కు 2021 డిసెంబరులో లేఖ రాశారు. ఇలాంటి భూములను లీజుకు గాని, అద్దెకు ఇచ్చినప్పుడు పత్రికా ప్రకటన ద్వారా వేలం వేసి ఎవరు ఎక్కువ మొత్తం ఇస్తే వారికి ఇవ్వాలి. కానీ ఇరువర్గాల మధ్య ఏ లావాదేవీలు నడిచాయో గానీ ఎటువంటి ప్రకటన లేకుండా ఏకంగా 11 ఏళ్లకు ఆ సంస్థకు లీజుకు ఇచ్చేశారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' అప్పట్లోనే ఓ కథనం ప్రచురించింది. అప్పటి నుంచి సతీశ్ ఆ స్థలానికి దేవదాయ శాఖకు లీజు మొత్తం కడుతూనే ఉన్నారు.

ఆ భూమి తనదంటూ హైకోర్టులో కేసు

ఎండీ సతీశ్‌కు ఏమైందో ఏమో గత నెలలో హైకోర్టులో దేవదాయ శాఖపై కేసు వేశారు. ఐస్‌క్రీమ్ కంపెనీ నడుపుతున్న భూమి 1.01 ఎకరాలు సర్వే నంబరు 189/2లో ఉందని, దానిని పొరపాటున దేవదాయ శాఖ తమదిగా భావించి ప్రభుత్వ భూమి జాబితా 22-ఏ-1-సిలో చేర్చిందని, వెంటనే అందులో నుంచి తొలగించాలని కోరారు. ఆ భూమి దేవదాయ శాఖది కాదని, అది 1981లో అప్పారావు అనే వ్యక్తి నుంచి కుర్షీద్ బేగమ్ కొనుగోలు చేశారని (సేల్ డీడ్ 5565/1981) పేర్కొన్నారు. ఆమె నుంచి 1986లో వెంకట సుబ్బలక్ష్మి(8/9186), సుబ్బలక్ష్మి నుంచి 2002లో (80/2002) మొవ్వ శేఖర్ కొన్నారని వివరించారు. దానికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా బుద్దరాజు నరసింహవర్మ వ్యవహరిస్తున్నారని, తనకు ఆయన విక్రయించారని, దీనికి సంబంధించి 2010 జూలై 6న 1856 నంబరు డాక్యుమెంట్‌తో లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిందని హైకోర్టుకు పత్రాలు సమర్పించారు. వాటి ప్రకారం తనను యజమానిగా గుర్తించి, ఆ భూమిని ప్రభుత్వ జాబితా నుంచి తప్పించాలని పిటిషన్ వేశారు.

మధ్యలో ఏమి జరిగింది?

లంకెలపాలెంలోని సర్వే నంబరు 189లో దేవదాయ శాఖకు 10.13 ఎకరాల భూమి ఉన్న మాట వాస్తవం. అందులో ఆక్రమణదారులు కూడా ఉన్నారు. అందులో రోయల్ లైన్ ఐస్‌క్రీమ్ కూడా ఒకటి. ఆ భూమి తమది కాదని తెలిసే మూడేళ్ల క్రితం దేవదాయ శాఖ ఇచ్చిన నోటీసుకు భయపడి లీజుకు దరఖాస్తు చేసి, అడ్డగోలుగా 11 ఏళ్లకు పత్రాలు రాయించుకున్నారు. అయితే ఆ భూమిని సబ్ డివిజన్ చేసి 189/2గా చూపించి, 1.01 ఎకరాలు వేరే వారి పేర్ల మీదకు ఎలా వెళ్లింది? 2010లోనే ఆ భూమిని సతీశ్ కొనుగోలు చేసినట్టయితే, లీజుకు ఎందుకు దరఖాస్తు చేశారు? అనేది అంతు చిక్కడం లేదు. విశాఖ డెయిరీ అక్రమాలపై విచారణకు రానున్న శాసనసభా కమిటీ ఈ భూ వివాదంపై కూడా దృష్టి సారించాలని దేవదాయ శాఖ వర్గాలు కోరుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం సతీశ్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని తెలిసింది. దీనికి సంబంధించిన సమాచారం ఇంకా దేవదాయ శాఖ రాలేదని భోగట్టా.

టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

... 5వ పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన యువతకు మంచి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్మాణ రంగంలో కార్మికులు దొరకడం సమస్యగా మారిందన్నారు. ఏసీ రూముల్లో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసేందుకే యువత ఆసక్తి చూపిస్తుండడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. ఎలాన్ మస్క్ హ్యూమన్ బ్రెయిన్ డెవలప్ చేస్తున్నారని, ఇటువంటి ఆవిష్కరణలతో ఊహించని మార్పులు భవిష్యత్తులో చోటుచేసుకుంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతాన ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతోందని, ఇది కొంత ఇబ్బందికర అంశంగా ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతోందన్నారు. టెక్నాలజీ వల్ల అనేక రంగాల్లో ఊహించని రీతిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అద్భుతమైన రీతిలో ఏఐను వినియోగించి అనేక పనులు చేస్తున్నారన్నారు. ఏ దేశానికి, నగరానికి అయినా ఎయిర్‌పోర్టులు ఎంట్రీ పాయింట్ వంటివని, ఎయిర్‌పోర్టు బాగుంటే ఆ దేశం, ఆ నగరం బాగున్నట్టేనన్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్, జీఎంఆర్ సంస్థల అధినేత గ్రంథి మల్లికార్జునరావు మాట్లాడుతూ స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదాలతో భారత్ ఎకానమీ జోరుగా వృద్ధి చెందుతోందన్నారు. 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవరిస్తుందని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు తపన పడుతున్నారన్నారు. హైదరాబాద్‌లో ఐటీ చంద్రబాబు వల్లే అభివృద్ధి చెందిందని, అంతర్జాతీయంగా గుర్తింపును తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేని దన్నారు. విశాఖ కూడా అటువంటి మార్పు దిశగా సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో వెళుతుందన్నారు. శతాబ్ది ఉత్సవాల నాటికి ప్రపంచంలోని టాప్ వంద యూనివర్సిటీల్లో ఏయూ చోటు దక్కించుకోవాలని గ్రంథి మల్లికార్జునరావు ఆకాంక్షించారు. గౌరవ అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుంకరి ఆదినారాయణరావు మాట్లాడుతూ పోలియోతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రీ పోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా అనేక మారుమూల ప్రాంతాలకు వెళ్లి సేవలు అందించినట్టు వివరించారు. తనను ఈ వేడుకలకు ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావుతోపాటు అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

30 దాటాకే.. మూడు ముళ్లు

... 5వ పేజీ తరువాయి

ఉన్నారు. అందుకే 30 ఏళ్లలోపు పెళ్లి ఆలోచన చేయడం లేదు. అమ్మాయిలు కూడా ఇదే ఆలోచనను వ్యక్తంచేస్తున్నారు. భర్త సంపాదనతో సంబంధం లేకుండా కనీసం రూ.30 వేల నుంచి రూ.40 వేలు సంపాదిస్తేనే పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇండి పెండెంట్‌గా ఉండేందుకు అవకాశం ఉంటుందంటున్నారు.

ఈ లక్ష్యాలతో..

ఉద్యోగాలు చేస్తున్న కొందరు ఎంతో కొంత ఆస్తిని సంపాదించుకోవాలని, ఆ తరువాత పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇబ్బందులు ఉండవని ఆలో చిస్తున్నారు. ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం వల్ల వచ్చే ఇబ్బందులు గురించి అస్సలు ఆలోచించడం లేదు. ఎవరు చెప్పినా దాని గురించి పట్టించుకోవడమే లేదు.

భిన్నమైన పరిస్థితి

విద్యావంతులు, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవాళ్లు, ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఇటువంటి ఆలోచన కనిపిస్తోంది. అయితే, చిన్నపాటి ఉద్యోగాలు చేసు కుంటున్న, స్వయం ఉపాధి పొందే పనులు చేసు కుంటున్న వారికి, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి భిన్నమైన అనుభవాలు ఎదురవు తున్నాయి. ఏదో ఒక పని చేసుకుంటూ పెళ్లి చేసుకుందామంటే వారికి వివా హాలు కావడం లేదు. ఆస్తి ఉన్నా ఉద్యోగాలు చేయడం లేదన్న ఉద్దేశంతో చాలామంది అమ్మాయిలు వారిని చేసు కునేందుకు ఆసక్తి చూపించడం లేదు. దీంతో లక్షలాది రూపాయలు ఆస్తులు ఉన్నా ఎంతోమంది ఉద్యోగాలు వెతుకులాటలో నగరాలు బాట పడుతున్నారు. గ్రామాల్లో ఉంటూ జీవనోపాధి పొందే వెసులుబాటు ఉన్న వారికి పెళ్లిళ్లు కావడం ప్రస్తుతం ఇబ్బందిగా మారుతోంది.

క్రైం... crime news

79 మద్యం సీసాలతో ఒకరి అరెస్టు

అచ్యుతాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దోసూరులో శుక్రవారం రాత్రి 79 మద్యం సీసాలతో జనపరెడ్డి నాగేష్‌ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు ఎక్సైజ్ సీఐ పి. తేజో వెంకటకుమార్ తెలిపారు. దోసూరులో అక్రమంగా మద్యం విక్రయాలు భారీగా జరుగుతున్నాయని సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ.13,485ల ఉంటుందన్నారు.

60 కిలోల గంజాయితో 8 మంది అరెస్టు

కశింకోట, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అచ్చెర్ల వద్ద శనివారం 60 కిలోల గంజాయిని పట్టుకొని 8 మందిని అరెస్టు చేసినట్టు సీఐ అల్లు స్వామినాయుడు శనివారం తెలిపారు. శుక్రవారం తమకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బందితో అచ్చెర్ల కూడలి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్‌పై పైలెట్ చేస్తున్న వారిని విచారిస్తుండగా.. బొలేరో వాహనం వచ్చిందన్నారు. ఆ వాహనాన్ని తనిఖీ చేయగా 60 కిలోల గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయి తరలించేందుకు సహకరించిన గెమ్మిలి సుబ్బారావు, కొర్రా చంద్రబాబు, పి.రాజా, మగేష్, మరాసు సందీప్, సెల్వం శేఖర్, మోహన్, కొత్తనందన్, బాల నేరస్తుడులను అరెస్టు చేశామన్నారు. వీరిని వద్ద ఉన్న 8 సెల్‌ఫోన్లు, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు. పట్టుబడిన వారిలో ఐదుగురు తమిళనాడుకు చెందిన వారు కాగా మిగిలిన ముగ్గురు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వారుగా గుర్తించామన్నారు. కాగా ఈ కేసులో ప్రధాన నిందితులైన తమిళనాడుకు చెందిన సేతురాం, గంజాయిని అమ్మకం చేసిన జి.మాడుగులకు చెందిన చిక్కుడు కొండబాబు అలియాస్ అర్జున్, వెంకటరావు పరారీలో ఉన్నారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ స్వామినాయుడు చెప్పారు.

రోడ్డు డివైడర్‌ను ఢీకొని మహిళ మృతి

కశింకోట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు రోడ్డు డివైడర్‌ను ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శనివారం నర్సింగబిల్లి వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి సీఐ అల్లు స్వామినాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశాఖపట్నంలో హార్డ్‌వేర్ షాపులో పనిచేస్తున్న ఇనుపకుర్తి సాయిగీత (35) ఎలమంచిలిలో ఉన్న తన తండ్రి వెంకటరమణ వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నర్సింగబిల్లి వద్దకు వచ్చేసరికి అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయిగీతను నేషనల్ హైవే అంబులెన్స్‌లో అనకాపల్లి ఎన్‌టీఆర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో తనిఖీ చేయగా అప్పటికే మృతి చెందినట్టు వైదులు నిర్ధారించారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా ఆమె భర్త గత ఏడాది మృతి చెందారని, ఈమెకు ఒక కుమార్తె ఉన్నట్టు తెలిసింది.


మృతురాలు సాయిగీత (ఫైల్)

కలల సాకారానికి కృషి చేయాలి : డీఐజీ

సబ్బవరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కలల సాకారానికి ప్రతి విద్యార్థి నిరంతరం కృషి చేయాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టీ సూచించారు. స్థానిక డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన పేరెంట్, టీచర్ మీట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విద్య అంతా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లోనే సాగిందని చెప్పారు. అందుకే తాను తరచూ గురుకుల పాఠశాలలు సందర్శించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కాలుష్యంతో సతమతం

... 5వ పేజీ తరువాయి

కూడిన వ్యర్థ జలాలను లాలంకోడూరు గ్రామానికి ఆనుకొని ఉన్న కాలువలోకి విడిచిపెడుతున్నారు. దీని వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. ఈ సమస్యను పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీల నుంచి వెలువడే కాలుష్యం ద్వారా నల్లటి బొగ్గులాంటి పౌడర్ ఇళ్లల్లోకి వస్తోందని చెబుతున్నారు. కాలుష్యం వల్ల పంటలు కూడా దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పరిశ్రమలు కాలుష్యాన్ని, వ్యర్థ జలాలను విడిచిపెట్టకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	90.00
లైవ్ ధర	110.00
విత్ స్కిన్	190.00
స్కిన్ లెస్	200.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	610
విజయనగరం	614
శ్రీకాకుళం	614